నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
శనివారం | 28 ఫిబ్రవరి 2026 | పేజీలు 8





## బాపట్ల జిల్లా అభివృద్ధిపై మంత్రి పార్థసారథి ఫోకస్

సూర్యప్రతినిధి, బాపట్ల

బాపట్ల జిల్లా అభివృద్ధిపై ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి ప్రత్యేక దృష్టి సారించారు. బాపట్ల జిల్లాలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి సచివాలయంలోని తమ కార్యాలయంలో ఎంపి, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, ఎస్పీలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లాలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని కలెక్టర్ వివరించారు. రానున్న వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి తలెత్తకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ కు మంత్రి సూచించారు. జిల్లాలో టూరిజం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించడం ప్రధాన అంశంగా చర్చించారు. నల్లమడ డ్రెయిన్ ఆధునీకరణ ప్రతిపాదనపై విస్తృతంగా చర్చించారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ నెలకొల్పేందుకు ప్రయత్నం చేయాలని నిర్ణయించారు. జిల్లాలో జరుగుతున్న జాతీయ రహదారి 167ఏ పనుల పురోగతిపై మంత్రి ఆరా తీశారు. జాతీయ రహదారి 167ఏ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే పూర్తికానున్నాయని వివరించారు. అదే విధంగా గుంటూరు, నారా కోడూరు, తెనాలి,

మిగతా 8లో

# అభివృద్ధిలో ఎక్కడా రాజీలేదు

**ఉమ్మడి ప్రకాశం జిల్లా అభివృద్ధికి వేగం పెంచేలా సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం కీలకంగా మారింది. నియోజకవర్గాల వారీగా తక్షణ ప్రయోగకరమైన సమస్యల పరిష్కారానికి మూడు ప్రాధాన్య అంశాలపై దృష్టి సారిస్తూ, 'సూపర్ సిక్స్' పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కార్యకర్తలతో సమన్వయం బలోపేతం చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేయడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం జిల్లా ఇంచార్జ్ మంత్రి, జిల్లా మంత్రులు, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు.**

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఉమ్మడి ప్రకాశం జిల్లా అభివృద్ధి పురోగతిపై కీలక నిర్ణయాలకు వేదికగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గాల వారీగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని పరిశీలిస్తూ ప్రజలకు తక్షణ ప్రయోజనం కలిగించే అంశాలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేసే దిశగా సీఎం దిశానిర్దేశం చేశారు. రెండు జిల్లాలకు ఇన్ఛార్జి మంత్రిగా ఉన్న ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీబాల వీరాంజనేస్వామి,

మిగతా 8లో



- నియోజకవర్గాల వారీగా సమీక్ష
- తక్షణ పరిష్కారాలకు మూడు ప్రాధాన్య అంశాలు
- 'సూపర్ సిక్స్' పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- కార్యకర్తలే పార్టీ బలం
- ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతల సమీక్షలో సీఎం చంద్రబాబు

# వైవిపై బాలినేని ఆరోపణల దుమారం

- బాలినేని, వైవి మధ్య విభేదాల విస్ఫోటనం
- వైవి లక్ష్యంగా బాలినేని సంచలన వ్యాఖ్యలు
- సుబ్బారెడ్డి జైలుకు వెళ్తే మొదట సంతోషించేది నేనే..
- తిరుమల లడ్డూ నుంచి డ్వాక్రా నిధుల దాకా ఆరోపణల దాడి
- వైసీపీలో పాత విభేదాలు తెరపైకి జిల్లా రాజకీయాల్లో కొత్త చర్చ

**రాష్ట్ర రాజకీయాలు మరింత రగులుతున్న వేళ మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు రేపుతున్నాయి. వైసీపీ కీలక నేత, మాజీ టిటిడి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని లక్ష్యంగా చేసుకొని చేసిన ఆరోపణలు కూటమి వర్సెస్ వైసీపీ పోరును మరోస్థాయికి తీసుకెళ్లాయి. 'సుబ్బారెడ్డిని జైలులో పెడితే మొదట సంతోషించేది నేనే' అంటూ బాలినేని చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. వైసీపీలో మొదలైన విభేదాల కథ, కూటమి రాజకీయాల్లోకి వచ్చి కొత్త అధ్యాయాన్ని తెరపైకి తీసుకొచ్చింది. బాలినేని తాజా వ్యాఖ్యలు జిల్లా రాజకీయాలకు మరిన్ని మలుపులు తిప్పనున్నాయా అన్నది వేచి చూడాలి.**

సూర్యప్రతినిధి, ఒంగోలు

రాష్ట్ర రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కూటమి వర్సస్ వైసీపీ రాజకీయంలో కొత్త సమీకరణాలు తెర మీదకు వస్తున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత వైసీపీలోని జగన్ సన్నిహిత నేతలు కొందరు కూటమి పార్టీల్లో చేరారు. వారిలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి కూడా ఆ జాబితాలో ఉన్నారు. అయితే ఆయన ప్రస్తుతం జనసేనలో కొనసాగుతున్నారు. వైసీపీలో ఉన్న సమయం నుంచి వైవీ సుబ్బారెడ్డితో ఆయనకు విభేదాలు ఉన్నాయి. కాగా.. ఇప్పుడు వైవీ సుబ్బారెడ్డి పైన కేసుల విషయంలో చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. వైసీపీ ముఖ్య నేత వైవీ సుబ్బారెడ్డి లక్ష్యంగా మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసారు. వైసీపీలో బాలినేని మంత్రిగా కొనసాగిన సమయంలో వైవీ సుబ్బారెడ్డి టీటీడీ చైర్మన్ గా వ్యవహరించారు. బాలినేని



మంత్రి పదవి నుంచి తప్పించిన తరువాత పలు మార్లు పార్టీ నిర్ణయాలపై ఆయన అలక బూనారు. పార్టీ నిర్ణయాల విషయంలో వైవీ సుబ్బారెడ్డి పైన పరోక్షంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక, 2024 ఎన్నికల్లో వైసీపీ ఓటమి తరువాత బాలినేని జనసేనలో చేరారు. ఇప్పటి వరకు ఆయనకు అక్కడ ఎలాంటి పదవి దక్కలేదు. ఈ సమయంలోనే మరోసారి వైవీ సుబ్బారెడ్డి పైన కీలక వ్యాఖ్యలు చేసారు. తిరుమల లడ్డూలో వైవీ సుబ్బారెడ్డి ఎంత సంపా దించుకున్నారో తనకు తెలియదని.. మిగతా విషయాల్లో చాలా సంపాదించుకున్నారని తెలిపారు. సుబ్బారెడ్డిని జైల్లో వేస్తే సంతోషించే మొదటి వ్యక్తి తానే అంటూ బాలినేని వ్యాఖ్యానించారు. తాను ఒంగోలు నుంచి ఏడు సార్లు పోటీ చేసి రెండు సార్లు ఓడిపోయానని గుర్తు చేశారు.

వైసీపీలో ఉన్న నాటి నుంచి ఇద్దరి మధ్య విభేదాలు ఆ ఓడిన రెండు సందర్భాల్లోనూ కూటమి బలంగా ఉండటమే కారణమని బాలినేని చెప్పుకొచ్చారు. ఇక, తాను ఎన్నికల తర్వాత తాను జనసేనలో చేరానని తెలిపారు. కూటమి పార్టీలో ఉన్న తనపై పలు ఆరోపణలు చేశారని అన్నారు. తనపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరపాలని సీఎం చంద్రబాబును కోరానని శ్రీనివాసరెడ్డి తెలిపారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో డ్వాక్రా గ్రూపుల్లో నగదు కాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైసీపీలో డ్వాక్రా మహిళల నగదు

మిగతా 8లో

## బర్లీ రైతులను రూ.275 కోట్లతో ఆదుకున్న కూటమి

### అసెంబ్లీ ప్రశ్నోత్తరాలలో మాట్లాడిన ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలే ప్రాణాధారం అని స్పష్టం చేస్తూ ఎమ్మెల్యే ఏలూరి అసెంబ్లీలో విశ్లేషణాత్మక ప్రసంగం చేశారు. రైతు బలపడితేనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బలపడుతుందన్న నమ్మకంతో ప్రభుత్వం 202627 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.53,752 కోట్లు కేటాయించిందని



మిగతా 8లో

## కంభం చెరువును అభివృద్ధి చేయాలి

### పర్యాటకంగా అభివృద్ధి చేస్తే కొత్తజిల్లాకు మేలు

### అసెంబ్లీ ప్రశ్నోత్తరాలలో ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా అసెంబ్లీలో ఈరోజు క్వశ్చన్ అవర్‌లో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడితూ ఆసియా ఖండంలోనే అతి పెద్ద చెరువు మా కంభం చెరువు అని ఈ చెరువును శ్రీకృష్ణదేవరాయలు హయంలో వారి సతీమణి నిర్మించారు. ఈ చెరువును పర్యాటక రంగంగా అభివృద్ధి చేస్తే కొత్తగా ఏర్పడినా మార్కాపురం జిల్లాలో పర్యాటకులకు మేలు జరుగుతుందని, అలాగే చెరువు పూడికను తీసి, కాలువలను ఆధునికరణ చేస్తే చివరి భూములకు నీరు అందుతుందని గిద్దలూరు నియోజకవర్గ ప్రజల తరుపున అశోక్‌రెడ్డి తెలిపారు.

# అధికారులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి

**సూర్యప్రతినిధి, బాపట్ల**




నాయకత్వ లక్షణాలను అధికారులు అలవర్చుకుని మంచి నాయకుడుగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. దివ్యాంగులు, ఎస్టీల ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరి గింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు వినతి పత్రాల ద్వారా తమ సమస్యలను విన్నవించుకున్నారు. తక్షణమే ఆయన వాటికి పరిష్కార మార్గం చూపారు. తదుపరి జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. అనంతరం జాతీయ వార్షిక ప్రణాళిక-వృద్ధుల హక్కులు చట్టం పై అవగాహన కల్పిస్తూ రూపొందించిన కరపత్రాలను కలెక్టర్ విడుదల చేశారు. పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో తాగునీటి సమస్య లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. చేతిపంపులు, బోర్లు సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా ప్రణాళికతో ముందస్తుగా నీటి వనరులను సమకూర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఉప కలెక్టర్ లవన్న, విభిన్న ప్రతిభావంతులు వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకురాలు సువార్త, జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## యూనిఫైడ్ సర్వే పూర్తి చేయండి: ఎంపిడివో

కారంచేడు మేజర్ న్యూస్: కారంచేడు మండలం స్వర్ణ సచివాలయాన్ని శుక్రవారం ఎంపీడీఓ నేతాజీ సందర్శించి, రికార్డులను పరిశీలించారు. అనంతరం సచివాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి, యూనిఫైడ్ సర్వేను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి కుటుంబ నుంచి సమగ్ర వివరాలను సేకరించి, అర్హులైన వారికి సంక్షేమ పథకాలు సజావుగా అందించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి గోపి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల్లో రాష్ట్రీయ కిషోర్ స్వాస్థ్య సదస్సు

కారంచేడు మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కారంచేడు వైఎన్ ప్రభుత్వ పాఠశాల నందు శుక్రవారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శాంతి ప్రియ ఆధ్వర్యంలో రాష్ట్రీయ కిషోర్ స్వాస్థ్య కార్యక్రమం (RKSK) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 10-19 ఏళ్ల మధ్య వయస్సు గల కౌమారదశలో ఉన్న బాలబాలికల ఆరోగ్యం, పోషకాహారం మరియు శారీరక, మానసిక అభివృద్ధిని , రక్తహీనత నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే హాని, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు శ్రీలక్ష్మి ఆశ వర్కర్లు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు వైద్య పరీక్షలు

కారంచేడు, మేజర్‌న్యూస్: మండలం పరిధిలోని నందిగుంటపాలెం ఎంపీపీ పాఠశాల నందు శుక్రవారం ఆర్.బి.ఎస్.కె కార్యక్రమంలో భాగంగా స్వర్ణ పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ ఎం. షాలిని, హెచ్ ఈ ఓ వి. నాగేశ్వరరావు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలో 104 ద్వారా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## వంటశాలకు శంకుస్థాపన చేసిన టిడిపి నాయకులు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: రామ గోపాలపురం తెలుగుదేశం యువత అధ్యక్షులు తండ్రి రామ గోపాలపురం మాజీ సర్పంచ్ క్రీస్తు శే,,లు బొబ్బా కృష్ణా రెడ్డి చివరి కోరిక మేరకు పోలేరమ్మ గుడి కమిటీ సభ్యుల సలహా మేరకు..... పోలేరమ్మ గుడి దగ్గర పొంగల్లు పెట్టుకొనే వారికి సౌల భ్యంగా ఉండాలని సుమారు 6లక్షల రూపాయల సొంత నిధులు తో వంట శాల నిర్మించడానికి తలపెట్టిన మం డల తెలుగు యువత అధ్యక్షులు బొబ్బా రమణా రెడ్డి ఆహ్వానం మేరకు ఇవాళ శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొన్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి..... ఈ కార్యక్రమం లో మాజీ మండల తెలుగు యువత అధ్యక్షులు కర్ణాటి భాస్కర్ రెడ్డి, చోడవరం మాజీ సర్పంచ్ సానా జయపాల్ రెడ్డి, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నరాల నరసింహా నాయుడు, బత్తుల. వెంకటనారాయణ, బాబు తదితరులు ఈ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కెనరా బ్యాంక్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో అన్నదానం



ఒంగోలు కల్చరల్ మేజర్‌న్యూస్; అనాథలకు పేదలకు సేవ చేస్తున్న శివం శరణాలయం వారికి కెనరా బ్యాంక్ అధికారుల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కె రవికుమార్ అభినందనలు తెలిపారు. శుక్రవారం ఉదయం కెనరా బ్యాంక్ అధికారుల సంఘం ఒంగోలు రీజనల్ కమిటీ వారి ఆధ్వర్యంలో. శరణాలయంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కేకును కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆశ్రమంలోని వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. పట్టణంలోని అనాథలు యాచకులు 300 మందికి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు రీజనల్ మేనేజర్ భీమ రాఘవేందర్ డివిజన్ మేనేజర్లు వై శ్రీనివాసులు, లీల ప్రతాప్, రమేష్ రామస్వామి, అసోసియేషన్ నాయకులు కిషోర్ రెడ్డి,రఘు వర్మ, లావు శ్రీధర్, సురేష్ బాబు, పాపారావు, రామాంజనేయులు, వంశీ వర్మ, అనిల్, ప్రవీణ్, రూపవతి మరియుఅధిక సంఖ్యలో కెనరా బ్యాంకు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ యాత్రకు కరేడు విద్యార్థులు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: అసెంబ్లీ కార్యక్రమాలను ప్రత్యక్షంగా చూసే అవ కాశం మండలంలోని కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల విద్యార్థులకు దక్కింది.శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఆహ్వానంతో కరేడు పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న 28 మంది విద్యార్థులు శుక్రవారం అసెం బ్లీ ప్రాంగణానికి వెళ్లారు.ప్రేక్షకుల గ్యాలరీలో కూర్చొని, వ్యవసాయ రంగంపై జరుగుతున్న చర్చను సుమారు అరగంట సేపు ప్రత్యక్షంగా తిలకించారు.స్పీకర్ సభను నడిపిస్తున్న విధానం,మంత్రి అచ్చెన్నాయుడు ప్రసంగం, సభ్యుల స్పందన,అక్కడి నియమాలను గమనించారు. అనంతరం విద్యార్థులంతా,అక్కడే ఉన్న కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుని కలిశారు.ఈ సందర్భంగా అసెంబ్లీలో ఎమ్మెల్యేలు ప్రస్తావించే అంశాలు, సభ నిర్వహణ,ఇతర అంశాల గురించి ఎమ్మెల్యే వి ద్యార్థులకు వివరించారు.ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తోపాటు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య కలిసి విద్యార్థులు గ్రూప్ ఫోటో దిగుతూ సందడి చేశారు.విద్యార్థుల తోపాటు పీడీపీ.శ్రీని వాసులు,సోషల్ టీచర్ పి.సుబ్బారావు పాల్గొన్నారు.

## ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక



పర్చూరు, మేజర్‌న్యూస్: మండలంలోని 26 గ్రామ పంచాయతీల్లో ఎంఎన్ఆర్ ఇజిఎస్ పథకం ద్వారా 2024 ఏప్రిల్ ఒకటి నుండి 2025 మార్చి 31 వరకు జరిగిన పనులపై 18వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో శుక్రవారం నిర్వహించారు. ఈ ప్రజా వేదికలో ఏపీ డి శివన్నారాయణ, ఎంపీడీవో వి. ప్రద్యుమ్న కుమార్, హెచ్ ఆర్ మేనేజర్ చంద్రశేఖర్, జే క్యూ సి సతీష్, ఎస్ఆర్పి నాగరాజు, ఏపీవోలు బుల్లియ్య, రమేష్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సోషల్ ఆడిట్ బృంద సభ్యులు పాల్గొన్నారు. ఈ సామాజిక తనిఖీ ప్రజావే దికలో మండలంలో జరిగిన 880 పనులమీద ఆడిట్ బృంద సభ్యులు వివరాలు సమర్పిం చారు. వీటిపై ముఖ్య అతిథులుగా పాల్గొన్న అధికారులు గ్రామాల వారిగా చేసిన పనులు అయిన ఖర్చు పై సమీక్ష నిర్వహించారు. సంవత్సర కాలంలో ఉపాధి పనులకు సంబంధించి మొత్తం రూ.10,86,41,212 ఖర్చు చేసినట్లు వెల్లడించారు. ఇందులో రూ. 7,78,17,665 ఉపాధి కూలీలకు వేతన రూపంలో చెల్లించినట్లు పేర్కొన్నారు. మిగిలిన రూ.3,05,87,844 సామాగ్రి ఖర్చు క్రింద వెచ్చించారని తెలిపారు.

## చంద్రగ్రహణం కారణంగా ఆలయం మూసివేత

ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రీ వల్లూరమ్మ దేవస్థానం , వల్లూరు తేది 03-03-2026 మంగళవారము పాల్గున శుద్ధ పౌర్ణమి రోజున కేతు గ్రస్త చంద్ర గ్రహణం మద్యాహ్నం గం 03-20 నిమిషాలకు చంద్రగ్రహణము ఉన్నది. అందువలన మంగళవారం ఉదయం 7-30 గంటల నుండి దేవాలయం నందు దర్శనము నిలిపివేయబడును. తదుపరి తేది 04-03-2026 బుధవారం ఉదయము 06-00 గంటల నుండి దేవాలయం సంప్రోక్షణ కార్యక్రమములు అనంతరము తదుపరి భక్తులకు దర్శనము అనుమతించబడును.కావున భక్తులు గమనించగలరు. ఇట్లు ఛైర్మన్ బొజ్జ శ్రీనివాసులు గారు మరియు ధర్మకర్తల మండలి. కార్యనిర్వహణ అధికారి బి.రమేష్ పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు గ్రామానికి చెందిన కొప్పెర నాగేశ్వరరావు కు అత్యవసర చికిత్స నిమిత్తం పర్చూరు శాసనసభ సభ్యులు ఏలూరి సాంబశివరావు సిఫార్సు మేరకు ఎల్ ఓ సి. ద్వారా. 56000 చెక్కును. శుక్రవారం ఏలూరి క్యాంప్ కార్యాలయం సిబ్బంది అందజేశారు. కొప్పెర నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు ఏలూరి సాంబశివరావుకు కృతజ్ఞతలు తెలిపారు.



## కనీస మద్దతు ధరపై కొనుగోలు

తాళ్ళూరు, మేజర్‌న్యూస్: ఏపీ మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కనీస మద్దతు ధరపై కందులు కొనుగోలు చేయడం జరుగుతుందని, కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ 8,000/- లు అని వ్యవసాయ . అధికారి బి ప్రసాద రావు తెలిపారు.2025-26 ఖరీఫ్ లో కందిని 253 ఎకరాల్లో సాగు చేశారు. రైతులందరు రైతుసేవా కేంద్రంలో వి.ఎ. ఎల ద్వారా సి.యం. యాప్ లో రిజిష్టర్ కావాలని, అప్పుడే కనీస మద్దతు ధరకు అమ్ముకోవడానికి వీలవుతుందని ఏ ఓ తెలిపారు.పంటలన్నీ ఈ క్రాప్ నమోదు తప్పని సరిగా చేయించుకోవాలని ఏవో తెలిపారు.



## ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్

చీరాల, మేజర్‌న్యూస్: ప్రజల సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం అధిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య అదేశానుసారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది, నాయకులు ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు. మొత్తం 40అర్జీలు రాగా వీటిలో ఇంటి నిర్మాణం కోసం మరియు ఇంటి స్థలము కోసం 19 పెన్షన్స్ 12, పలు సమస్యలపై 9, అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు లలిత, ఏఎంసి డైరెక్టర్ పద్మిని, పట్ట ణ అధ్యక్షుడు సురేష్, మహిళా అధ్యక్షురాలు నాగేంద్రమణి, నాగలక్ష్మి,రాణి, కూటమి నాయకులు, వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి జంక్షన్‌లో ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం

## కాపరి తీగల అపహరణ

పామూరు, మేజర్ న్యూస్ : మండలంలోని నచ్చుపొద గ్రామంలో అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు రెచ్చిపోయారు. గ్రామానికి చెందిన పోక లక్ష్మీదేవి వ్యవసాయ భూమి సర్వే నంబర్34 వద్ద, కందుకూరు వైపు వెళ్లే 167బి జాతీయ రహదారి జంక్షన్ సమీపంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను గురువారం అర్ధరాత్రి సమయంలో పగులగొట్టి అందులోని కాపరి తీగలను అపహరించారు. వ్యవసాయ అవసరాల కోసం ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం కావడంతో పంట పొలాలకు విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. సాగు పనులు కీలక దశలో ఉన్న




సమయంలో ఈ ఘటన జరగడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ట్రాన్స్‌ఫార్మర్‌ను పగులగొట్టిన తీరు పరిశీలిస్తే ముందస్తు ప్రణాళికతోనే దోపిడీకి పాల్పడినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయాన్ని పోలీస్ స్టేషన్, విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఘటనపై అధికారులు తక్షణమే స్పందిం చి స్థలాన్ని పరిశీలించి బాధ్యుల్ని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సత్వరమే కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా పునరుద్ధరిం చాలని పోక లక్ష్మీదేవి విజ్ఞప్తి చేశారు. జాతీయ రహదారి పక్కనే ఇలాంటి ఘటన చోటుచేసుకోవడం భద్రతా లోపాలపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

# బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

## మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్‌గఫార్

కనిగిరి, మేజర్‌న్యూస్:బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత అని కనిగిరి మున్సిపాలిటీ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ తెలిపారు.కనిగిరి పట్టణంలోని ఎన్‌జిఒ హోమ్‌లో శుక్రవారం మండల న్యాయ సేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో మహిళాశిశు సంక్షేమ శాఖ పర్యవేక్షణలో 'బాల్య వివాహ ముక్త భారత్ 100 రోజుల జాతీయ ప్రచార ప్రత్యేక కార్యక్రమం'లో భాగంగా జడ్జి రూప శ్రీ నేతృత్వంలో అంగన్వాడీ కార్యకర్తలకు బాల్య వివాహల నిర్ములనకు ఆషా స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ పై శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్బంగా



మున్సిపాలిటీ ఛైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్, న్యాయవాది నాగరాజు మాట్లాడుతూ బాల్య వివాహల నిషేధ చట్టం 2006 పై అవగాహన కలిగించారు.ఈ శిక్షణ శిబిరం ద్వారా బాల్య వివాహాలు అరికట్టడానికి అవగాహన కలిగించుకొని బాల్య వివాహ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దటంలో అంగన్వాడీ కార్యకర్తలు ప్రధాన భూమిక పోషించాలని అన్నారు.సి.డి.పి.ఒ సరోజిని, సర్టిఫైడ్ మాస్టర్ రిసోర్స్ పర్సన్,పారా లీగల్ వాలంటీర్,గుడ్ హెల్ప్ రమేష్ బాబు బాల్య వివాహాలన సమాజం పరంగా ఆరోగ్యపరంగా బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరిస్తూ బాలికలను సంరక్షించడంలో ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన రక్షక వలయాల గురించి అవగాహన కలిగించారు.అలాగే ఈ శిక్షణ కార్యక్రమంలో పోలీస్ 100, మహిళా హెల్ప్ లైన్ 181, సమీకృత నెంబర్112, న్యాయ సేవాధికార సంస్థ హెల్ప్ లైన్ 15100 నంబర్లపై అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుమతి,అంగన్వాడీ కార్యకర్తలు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది,పాల్గొన్నారు.



## పిచ్చయ్య మృతి టిడిపికి తీరనిలోటు

దర్శి మేజర్ న్యూస్. టిడిపి నాయకులు ఉప్పు పిచ్చయ్య మృతి పార్టీకి తీరనిలోటని ఆయన కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు అన్నారు.సందు వారి పాలెం గ్రామంలో నివసిస్తున్న ఉప్పు పిచ్చయ్య మృతిచెందగా వారి మృతదేహానికి పూలమాలలేసి దర్శి మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోదర్శి.నగర పంచాయతీ ఛైర్మన్ పిచ్చయ్య, యాదగిరి వాసు పట్టణ పార్టీ అధ్యక్షులుపుల్లలచెరువు చిన్న,.కర్ణ శ్రీను,బత్తుల శ్రీనాథ్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ అసిస్టెంట్ కమిషనర్ బ్రహ్మయ్య మృతి



ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: రిటైర్డ్ మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ తలారి బ్రహ్మయ్య మృతి చెందారు. శుక్రవారం కందుకూరులోని ఆయన నివాసంలో గుండెపోటుతో ఆయన ఆకస్మిక మరణం చెందారు. తలారి బ్రహ్మయ్య ఒంగోలు మున్సిపాలిటీలో వివిధ హోదాలలో విధులు నిర్వహించారు. కొన్నేళ్ల క్రితం అసిస్టెంట్ కమిషనర్ హోదాలో రిటైర్డ్ అయ్యారు. అనంతరం ఇటీవల ఒంగోలు కార్పొరేషన్ శానిటరీ విభా గానికి అడ్వయిజర్‌గా ఒప్పంద విధానంలో పనిచేస్తున్నారు. విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించే బ్రహ్మయ్య మృతిపట్ల ఒంగోలు కార్పొరేషన్‌కు చెందిన పలువురు అధికారులు, శానిటేషన్ సిబ్బంది విచారం వ్యక్తం చేశారు.



## సంతనూతలపాడులో ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌లు అన్నీ ఆపాలి

### – ఆర్టీసీ డిఎంకు ఐద్వా బృందం వినతి –

ఒంగోలు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడులో ఆర్టీసీ ఎక్స్ప్రెస్ సర్వీసులన్నీ ఆపే సౌకర్యం కల్పించాలని ఐద్వా నేతలు ఆర్టీసీ డిపో మేనేజర్‌కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంతనూతలపాడులో ఈపాటికి కొన్ని ఎక్స్ప్రెస్ సర్వీస్ లాగుతున్నారని ప్రధానంగా కనిగిరి మార్కాపురం సర్వీసులు ఆపటం లేదని తెలిపారు. ఒంగోలుకి దగ్గరగా ఉన్న ప్రాంతమైనందున ఉద్యోగ, వ్యాపార వర్గాలకు చెందిన వారు అనేకమంది నూతలపాడులోనూ పరిసర గ్రామాల్లో ఉంటున్నారు. తమ పనుల కోసం నూతలపాడు వచ్చి ఒంగోలు కనిగిరి మార్కాపురం దూర ప్రాంతాలకు వెళ్లేటువంటి వారికి ఎక్స్ప్రెస్ సర్వీసులో ఎక్కాలంటే ఆ పని పరిస్థితి ఉందన్నారు. మార్కాపురం ప్రాంతం నుంచి వచ్చేవారు ఒంగోలు వరకు టికెట్ కొట్టించుకొని రిక్వెస్ట్ చేసి నూతలపాడులో దిగాల్సిన పరిస్థితి వస్తున్నదన్నారు. ఇటువంటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఎక్స్ప్రెస్ సర్వీసులు అన్ని నూతలపాడు కేంద్రంలో ఆపే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆపించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, జిల్లా నాయకులు నెరుసుల మాలతి, ఎస్ కే నాగూర్ బి, యు. కుమారి, కె.చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాలినేనినీ కలిసిన జనసైనికులు

బల్లికురవ మేజర్‌న్యూస్:మండలంలోని కొనిదెన,గంగపాలెం గ్రామానికి చెందిన జనసైనికులు శుక్రవారం రాష్ట్ర మాజీ మంత్రి,జనసేన రాష్ట్ర నాయ కులు బాలినేని శ్రీనివాస్‌రెడ్డిని కలిశారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరుగుతున్న జనసేన సభ్యత్వ నమోదు గురించి కార్యకర్తలను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రతి గ్రామంలోనూ జనసైనికులు క్రియాశీలకంగా వ్యవహరించే విధంగా సభ్యత్వ నమోదు ప్రక్రియ కొనసాగాలని ఆయన కార్యకర్తలకు సూచించారు.స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా,కూటమి అభ్యర్థులే విజయం సాధించే విధంగా,గ్రామాలలో జనసైనికులు తమ వంతు పాత్ర పోషించాలన్నారు.

## 'ఛలో విజయవాడ'కు తరలిరావాలి

### 3వ రోజు అంగన్‌వాడీల రిలే నిరాహార దీక్షల్లో కె.ఉమామహేశ్వరరావు పిలుపు

ఒంగోలు, మేజర్‌న్యూస్:అంగన్వాడీల సమస్యలపై ఎన్నికల సమయంలో ముసలి కన్నీరు కార్చిన పాలకులు అధికారంలోకి వచ్చిన తరువాత హామీలు విస్మరించి దగా చేస్తున్నారని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు విమర్శించారు. అంగన్వాడీల వేతనాల పెంపు, ప్రీస్కూల్ బలోపేతం తదితర డిమాండ్లతో జిల్లా కలెక్టరేట్ వద్ద మూడో రోజు శుక్రవారం కూడా రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి.అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కందుకూరు, ఉలవపాడు ప్రాజెక్టుల అధ్యక్షులు కె.రాజేశ్వరి, చిడితోటి ఇంద్రావతి అధ్యక్షతన దీక్షలు చేపట్టారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల రమాదేవి, జిల్లా నాయకురాలు నెరుసుల మాలతి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నట్లు ఆరోపించారు. ఐద్వా జిల్లా నాయకులు నెరుసుల మాలతి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి. రాము, నాయకులు వి.మోజెస్‌లు మాట్లాడారు.

## ప్రభుత్వ బడిలోనే పిల్లలను చేర్పించండి

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ బడులను కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులు మరియు ప్రజలందరిపై ఉందని యూటీఎఫ్ కనిగిరి మండల ప్రధాన కార్యదర్శి,కొత్తపల్లి ఆఫ్ లింగారెడ్డి పల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పట్నం నరసింహం అన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రభుత్వ బడిలో విద్యార్థులు చేర్పిద్దాం – ఊరి బడిన కాపాడుకుందాం అనే కార్యక్రమంలో భాగంగా కనిగిరి మండలం కొత్తపల్లి గ్రామంలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్య మైన ఉపాధ్యాయ శిక్షణ పొందిన నిష్ఠా తులైన ఉపాధ్యాయులు ఉంటారని, మధ్యాహ్న భోజన వసతి, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, బూట్లు, బెల్టులు ఉచితంగా అందిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీ ఛైర్మన్ కమతం వెంకటేశ్వర్ రెడ్డి, కె.వి.రంగారెడ్డి, కొండయ్య, పిల్లల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సాగర్ కాలువలో పడి కౌలు రైతు మృతి

పంగులూరు, మేజర్ న్యూస్: మొక్కజొన్న పొలానికి నీళ్లు పెడుతూ ప్రమాదవ శాత్తు సాగర్ కాలువలో జారిపడి ఓ కౌలు రైతు మృతి చెందిన సంఘటన మండలం లోని కోటపాడు గ్రామంలో గురువారం రాత్రి జరిగింది. గ్రామ రైతులు అందించిన వివరాల మేరకు కోటపాడు గ్రామానికి చెందిన ఆవుల నాగేశ్వర్ రెడ్డి(45) అనే కౌలు రైతు ఆరు ఎకరాల కౌలు భూమి తీసుకొని మొక్కజొన్న పంటను సాగు చేశాడు. గత రెండు రోజుల నుండి మొక్కజొన్న పొలానికి నీళ్లు పెడుతున్నాడు. గురువారం సాయంత్రం సమయంలో మొక్కజొన్న పైరుకు నీళ్లు పెడుతుండగా పంగులూరు మైనర్ కాలు



వకు అడ్డుగా పెట్టిన చెక్కను తొలగించేందుకు కాలువలో దిగాడు. కాలువ ఉధృతంగా ప్రవ హిస్తుండటంతో చక్కతీయడంతో ఒక సారిగా నాగేశ్వర్‌రెడ్డి కాలువలో పడిపోయాడు. నీటిప్రవాహానికి కొట్టుకు పోయాడు. అయితే రాత్రి 8గంట లైనా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలింపు చేపట్టారు. చివరికి సాగర్ కాలువ కట్టపై చెప్పులు, కండువా, సెల్ ఫోను, ఉండటం చూసి అనుమానం వచ్చి కాలువ మొత్తం వెతికారు. పంగులూరు మైనర్ కాలువ కోటపాడు నుండి చిన్న మల్లవరం వెళ్లే రోడ్‌లో ఉన్న డ్రాప్ వద్ద మృతదేహం కనిపించింది. వెంటనే పోలీసులకు, అంబులెన్స్‌కు సమాచారం అందించి, మృతదేహాన్ని బయట కు తీశారు.అప్పటికి రాత్రి 12గంటలు అయి oది. మృతదేహాన్ని అక్కడ నుండి అంటే అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుడు నాగేశ్వరరావుకు భార్య కోటేశ్వరమ్మ,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

**CHANGE OF NAME**
I, **SRIPERUMBUDURI SANDEEP** (Old Name) S/o **SRIPERUMBUDURI RAVI BABU,** Resident of 6-75A, Pamur, Prakasam district, Pin code : 523108, Andhra Pradesh, India, I have Changed my name as **SRI PERUMBUDURI SANDEEP** (New Name) S/o **SRI PERUMBUDURI RAVIBABU,** Hereafter my name is known as **SRI PERUMBUDURI SANDEEP** (New Name) S/o **SRI PERUMBUDURI RAVIBABU.**

**CHANGE OF NAME**
I, **SRIPERUMBUDURI RAVI BABU** (Old Name) S/o **BABUSURI,** Resident of 6-75A, Pamur, Prakasam district, Pin code : 523108, Andhra Pradesh, India, I have Changed my name as **SRI PERUMBUDURI RAVIBABU** (New Name) S/o. **BABUSURI** Hereafter my name is known as **SRI PERUMBUDURI RAVIBABU** (New Name) S/o. **BABUSURI.**

**CHANGE OF NAME**
I, **TIRUNAVALLI ARUNA KUMARI** (Old Name) D/O **RAMAMOHANARAO,** Resident of 6-75A, Pamur, Prakasam district, Pin code : 523108, Andhra Pradesh, India, I have Changed my name as **THIRUNAVALLI ARUNA KUMARI** (New Name) D/O **RAMAMOHANARAO** Hereafter my name is known as **THIRUNAVALLI ARUNA KUMARI** (New Name) D/O **RAMAMOHANARAO.**

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# మూడు చక్రాల వాహనాల కోసం ఇంటర్వ్యూలు

సూర్యప్రతినిధి, బాపట్ల

రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 100% సబ్సిడీ పథకం కింద లోకోమోటార్ దివ్యాంగులకు రిట్రోఫిటెడ్ మోటరైజ్డ్, త్రీ వీలర్ల మంజూరు కోసం శుక్రవారం జాయింట్ కలెక్టర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ, బాపట్ల జిల్లా వారి అధ్యక్షతన కలెక్టరేట్ లో ఇంటర్వ్యూలు నిర్వహించారు. జిల్లాలో మొత్తం 109 దరఖాస్తులు అందగా అందులో 92 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరయ్యారు. ఈ ఇంటర్వ్యూలకు సంయుక్త కలెక్టర్ అధ్యక్షత వహించి అభ్యర్థులకు పథకానికి సంబంధించిన అర్హత ప్రమాణాలు, మార్గదర్శకాలను వివరించారు. బాపట్ల జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి 10 చొప్పున మొత్తం 60 వాహనములు




త్వరలో మంజూరు చేస్తామని, అదేవిధంగా మంజూరులో 50% వాటా స్త్రీలకు ప్రాధాన్యత కల్పిస్తారని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు వారికి రిజర్వేషన్ ప్రకారం మంజూరు చేయటం జరిగిందన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేసి, అర్హులైన లబ్ధిదారులను మోటారు మూడు చక్రాల వాహనాలు త్వరలో అందజేయటం జరుగుతుందన్నారు. కమిటీ సభ్యులైనటువంటి ప్రాజెక్ట్ డైరెక్టర్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, ఉపసంచాలకులు, బాపట్ల రవాణా శాఖ అధికారులు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, ప్రాజెక్ట్ డైరెక్టర్ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, ఆర్థోపెడిక్ సర్జన్, సహాయ సంచాలకులు, విన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు ఈ ఇంటర్వ్యూ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## బొబ్బేపల్లి రైతుకు ఇన్నోవేటివ్ ఫార్మర్ అవార్డు

మార్టూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బబ్బేపల్లి గ్రామానికి చెందిన యువ రైతు పెంట్యాల శరత్ బాబు శుక్రవారం ఢిల్లీలో అరుదైన పురస్కారం అందుకున్నారు. ఆధునిక సాంకేతిక పద్ధతులు మరియు ప్రకృతి సేద్యం ద్వారా వ్యవసాయం చేస్తున్న ఔ త్సాహిక రైతులను ఢిల్లీకి చెందిన కేంద్ర ప్రభుత్వ సంస్థ ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఐ,సి,ఏ,ఆర్ దేశవ్యాప్తంగా 35 మంది రైతులను ఎంపిక చేయటం జరిగింది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన బాపట్ల జిల్లా మార్టూరు మండలం బబ్బేపల్లి గ్రామానికి చెందిన పెంట్యాల శరత్ బాబును గత 11 సంవత్సరాలుగా వ్యవసాయంలో చేస్తున్న నిరంతర కృషిని గుర్తించి ఇన్నోవేటివ్ ఫార్మర్ అవార్డు (2026)కు ఎంపిక చేశారు. ఢిల్లీలో ఫిబ్రవరి 25 నుండి 27వ తేదీ వరకు నిర్వహించిన పూస కృషి విజ్ఞాన్ మేళాలో డాక్టర్ ఆర్.ఎస్ పరోటా, డాక్టర్ శ్రీనివాసరావు, డైరెక్టర్ ఆఫ్ ఐ ఆర్ఏఐ ఆర్యన్ పడారియ చేతుల మీదగా శరత్ బాబు శుక్రవారం సాయంత్రం ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా శరత్ బాబును మండలంలోని పలువురు అభినందించారు.



## ఎలక్టార్స్ మ్యాపింగ్‌ను త్వరితగతిన పూర్తి చేయండి

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు తహశీల్దారు కార్యాలయంలో బూత్ లెవెల్ అధికారులకు ఏవియస్ శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎలక్టార్స్ మాపింగ్ లో 90% పురోగతి తీసుకురావాలని, పిల్లలను యాడ్ చేయటకు పెర్సెంటేజ్ ని 80 నుంచి 90%పురోగతి చూపుటకు జిల్లా కలెక్టరు ఆదేశముల మేరకు 28, మార్చి 1 మరియు 7, 8వ తేదీలలో పూర్తి స్థాయిలో మాపింగ్ మరియు పిల్లలను చేర్చుటలో పెర్సెంటేజ్ పెంచుటకు గాను పని చేయాలని కోరారు. దీనికి సంబంధించి గ్రామంలో తిరిగి ఓటర్లను గుర్తంచి స్పెషల్ క్యాంపు లలో పూర్తి స్థాయిలో పురోగతి సాధించాలని కోరారు. సమావేశంలో డిప్యూటీ తహశీ ల్దారు బి. లక్ష్మి కుమారి, సూపర్‌వైజర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ఏలూరి సహకారంతో నూతన సిసి రోడ్ల నిర్మాణం

యద్దనపూడి, మేజర్‌న్యూస్ :యద్దనపూడి మండలం లోని వింజనపాడు గ్రామంలో అభివృధి పదంలో భాగంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సహకారం తో వేగవంతంగా సాగుతున్నా సిసి రోడ్ల పనులు. పర్చూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అధికారం లోకి రాగానే గ్రామాల అభవృద్ధే ధ్యేయంగా ప్రజల సమస్యలే తమ సమస్యలుగా భావించి వింజనంపాడు గ్రామంలో అధ్వానంగా వున్నా రోడ్లను చూసి వెంటనే స్పందించి సిసి రోడ్ల శంకుస్థాపనలు చేసి నిర్మాణానికి కృషి చేశారు. ఎమ్మె ల్యే ఏలూరి సాంబశివరావు కి వింజనంపాడు గ్రామం ప్రజ లు టిడిపి నాయకులు కార్యకర్తలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీ మణిదీపేశ్వరీ అమ్మవారికి సౌందర్యలహరి సేవర్చన





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శుక్రవారోత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ మణిదీపేశ్వరీ అమ్మవారికి సౌందర్యలహరి సేవార్చన నిర్వహించి నట్లు శుక్రవారం ఉత్సవ కమిటీ అధ్యక్షురాలు బూర్లె అరుణకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉదయం గోపూజ మరియు ఉసిరి చెట్టుకు పూజ నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం నారాయణ పరిషత్తు కనకధార స్తోత్రం పారాయణ శివ పంచాక్షరి కార్యక్రమాలను నిర్వహించామన్నారు. అనంతరం గణపతి పూజ అమ్మవారికి అష్టోత్తర పూజ సౌందర్య లహరి తో సేవాచన కార్యక్రమాలు భక్తిశ్రద్ధల తో నిర్వహించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. సౌందర్యలహరి పారాయణతో 108 మంది సువాసినీచే శ్రీ మణిదీప్ ఈశ్వరి అమ్మవారికి సౌందర్యలహరి శవర్చన నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమాలను దేవాలయ కమిటీ అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా, మాటూరు స్వరూప రాణి,మాటూరు గృహ లక్ష్మి,మానేపల్లి శైలజా కుమారి, మద్దుల నలిని,మరియు శుక్రవారోత్సవ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.



## శనగలు కొనుగోలు కేంద్రం ప్రారంభించిన టిడిపి నాయకులు

యద్దనపూడి, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు అనంతవరం గ్రామంలో శనగల కొనుగోలు కేంద్రాన్నిటిడిపి నాయకులు గుదే తారక రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పుడు లేని విధంగా అనంతవరం గ్రామం లో శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిం దన్నారు. ఇంతటి అవకాశాన్ని కల్పించిన కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కి కృతజ్ఞతలు తెలిపారు. శనగలు అమ్మదలచిన రైతులు అందరూ రైతుసేవా కేంద్రం దగ్గరకి వెళ్లి తమ పేర్లు ను నమోదు చేయించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు కొరటాల వంశీకృష్ణ, పెదవల్లి పాపారావు, నాగేశ్వరరావు, హనుమంతరావు టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.

## దర్శిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలి



దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన దరిశిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని జాతీయ హెల్త్ హెల్త్ అండ్ ఫ్యామిలీ జాయింట్ సెక్రెటరీ గయాసుద్దీన్ అహ్మద్ కు పట్టణ టిడిపి అధ్యక్షులు పుల్లలచెరువు చిన్న వినతి పత్రం అందజేశారు. జాతీయ హెల్త్ అథారిటీ, హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ జాయింట్ సెక్రటరీ ఘయాసుద్దీన్ అహ్మద్ దర్శి పర్యటనకు వచ్చిన నేపధ్యంలో నియోజకవర్గ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మీ సూచనలతో దర్శిలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు మర్యాదపూర్వకంగా దర్శి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ కలసి పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కిడ్నీ వ్యాధిగ్రస్తులు డయాలసిస్ చేయించుకునే వారు నియోజకవర్గం మొత్తం మీద సుమారు 100 కు పైగా ఉన్నారని,సుదూర ప్రాంతమైన ఒంగోలు, మార్కాపురం, కనిగిరి, గుంటూరు వెళ్లి చేయించుకుని రావాలంటే ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దర్శిలో డయాలసిస్ సెంటరు చాలా అవసరము ఉన్నందున డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలనీ వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనాథ్, మండల విద్యాధికారి మాలకొండయ్య, మోడల్ స్కూల్ చైర్మన్ అనుష దర్శి పట్టణ ప్రధాన కార్యదర్శి భక్తుల శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



## డిప్యూటి ఎండిఓగా కృష్ణ బాధ్యతల స్వీకరణ

యద్దనపూడి, మేజర్‌న్యూస్ : యద్దనపూడి ఎండిఓ కార్యాలయంలో డిప్యూటీ ఎం.డి.ఓ గా పని చేస్తున్న పి టి వి కృష్ణను యం. డి. ఒ (ఎఫ్.ఎ.సి)గా నియమిస్తూ జెడ్.పి.సి.ఇ.ఒ ఉత్తర్వులు జారిచేశారు. శుక్రవారం పి.టీ.వీ కృష్ణ ఎం.పీ.డీ.ఒ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల పరిషత్ సిబ్బంది, జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బంది తో పాటు పంచాయతీ కార్యదర్శులు ఆయనను సత్కరించి అభినందనలు తెలిపారు. ఎం.పీ.డీ. ఒ భాధ్యతలు చేపట్టిన అనంతరం కృష్ణ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎం.పీ.డీ.ఒ మాట్లాడుతూ గ్రామా అభివృద్ధికి కలిసి కట్టుగా పని చేద్దాం అని సిబ్బంది కి తెలిపారు. ప్రజలు తమ గ్రామాలలో తాము కట్టవలసిన ఇంటి పన్నును నీటి పన్నును సకాలంలో మార్చి 10వ తేదీలోపు చెల్లించి గ్రామాలు అభివృద్ధికి సహకరించవలసిందిగా ఆయన కోరారు. సచివాలయ సిబ్బందికి పంచాయతీ కార్యదర్శులకు సహకరించి పూర్తి స్థాయి లో గ్రామాల అభివృద్ధికి సహకరించవలసిందిగా ఆయన కోరారు. కార్యక్రమంలో జాతీయ హామీ పథకం ఎ.పి.ఒ యస్. రేణుక, సి. ఒ చిట్టి బాబు టి.ఎ.లు. సుభాషిణి, శాలిని, సుమలత, పంచాయతీ కార్యదర్శులు బాబురావు,భాగ్య రాజు, మండల పరిషత్ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ వాసు దేవరావు, టైపిస్తు ఆంద్రేయ, యం.సి.ఒ అంకమ్మరావు,తదితరులు పాల్గొన్నారు.

## పదోతరగతి విద్యార్థులకు విద్యా కిట్ల పంపిణీ

పామూరు, మేజర్ న్యూస్ : లక్ష్యంతో ముందుకు సాగితే విజయమే మీ వెంట నడుస్తుందని కష్టపడే విద్యార్థిని ఎవరూ ఆపలేరు అని మార్కొండాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చావా శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చావా శ్రీనివాసులు మాట్లాడుతూ జీవితంలో ప్రతి అడుగు లక్ష్యసాధన వైపు ఉండాలని పట్టుదలే విజయానికి మూలమని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. నిమ్మచెట్లపల్లి కృష్ణమందిరం ఫౌండర్, సాఫ్ట్వేర్ ఇంజనీర్ రాగిపిండి లక్ష్మీనారాయణరెడ్డి సమకూర్చిన విద్యా కిట్లను 34 మంది పదో తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఇవి ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు. సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి సహకరించిన లక్ష్మీనారాయణరెడ్డిని ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.



విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహభరితంగా నిర్వహించారు. పాటలు, నృత్యాలతో సహ విద్యార్థులను అలరించారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ కాకర్ల జనార్ధన్, సాఫ్ట్వేర్ ఇంజనీర్ రాగిపిండి లక్ష్మీనారాయణరెడ్డి, వివిధ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు కె.వి. భాస్కరరెడ్డి, ఎస్.చైతన్య, వి.రమేష్‌బాబు, దివ్యభారతి, షేక్ రంజానుబి, వి.జానకి జ్యోష్ణ, ఏ.సుమన్, సీఆర్‌పీ నీలవేణి తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పుర్తిచేసేలా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు ఎఈఆర్‌ఓలను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఒంగోలు కలెక్టరేట్ నందు జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, తన చాంబర్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సభ్యులతో, జిల్లాలోని అన్నీ నియోజకవర్గాల ఎఈఆర్‌ఓలతో సమావేశమై జిల్లాలో జరుగుచున్న ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పురోగతి, పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్ పరిష్కారంపై సమీక్షించి దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ చిన ఓబులేసు మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ ఇప్పటి వరకు 75.44శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పటిష్టంగా చేపట్టడంపై జిల్లాకు 5 అవార్డులు కూడా రావడం జరిగిందని గుర్తు చేస్తూ, అదే స్ఫూర్తితో మిగిలిన మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేలా ఎఈఆర్‌ఓలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మ్యాపింగ్ ప్రక్రియలో అశ్రద్ధ చూపిన బిఎల్‌ఓలపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వారు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, మ్యాపింగ్ ప్రక్రియలో నిర్లక్ష్యంగా విధులు నిర్వర్తించిన బిఎల్‌ఓలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి స్పష్టం చేసారు. ఈ నెల 28వ తేదీ, మార్చి 1వ తేదీ మార్చి 7,8 తేదీల్లో 4 రోజులు ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందని, ఈ ప్రత్యేక ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ క్యాంపెయిన్‌కు రాజకీయ పార్టీల వారు కూడా తమ వంతు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి, రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఈ సమావేశంలో ఎస్డిసిలు మాధురి, జాన్సన్, ఎలక్షన్ సెల్ సూపరంటెండ్ శ్రీనివాసరావు, వైసీపీ ప్రతినిధి దామరాజు క్రాంతికుమార్, టీడీపీ ప్రతినిధి కొటారి నాగేశ్వరరావు, బీజేపీ ప్రతినిధి గుర్రం సత్యనారాయణ, అన్నీ నియోజక వర్గాల ఎలెక్షన్ డిటిలు తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి స్వచ్ఛ రథం వచ్చేసింది




పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: ప్రజలకు ఆరోగ్యవంతమైన, సౌకర్య వంతమైన జీవనం అందించేందుకు ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్లాస్టిక్ అరికట్టాలనే ఉద్దేశంతో స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమం చేపడుతున్నారు. అయితే స్వచ్ఛాంధ్ర స్ఫూర్తిని పల్లెల్లోకి కూడా తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ఏపీ పంచాయతీరాజ్‌శాఖ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా స్వచ్ఛ రథాలను తీసుకువచ్చారు. ఆ రథం ఇప్పుడు పుల్లలచెరువు మండలానికి వచ్చింది. ఈ స్వచ్ఛ రథం ద్వారా పల్లె ప్రాంతాల్లో చెత్త, వ్యర్థాలను సేకరిస్తారు. ప్రజలు ఎంతమేర చెత్త, వ్యర్థాలను తీసుకు వచ్చారో లెక్కగట్టి అందుకు సమానంగా 20 రకాల నిత్యావసర సరుకులు ఉచితంగా అందిస్తారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ఈ స్వచ్ఛ రథం మండలంలోని అన్ని గ్రామాలను చుట్టివస్తుంది. స్వచ్ఛ రథం ఇంటి వద్దకు వచ్చిన సమయంలో ప్రజలు తమ ఇళ్లల్లోని తడి, పొడి చెత్తను వాటికి కేటాయించిన డబ్బాలలో వేయాలి. ఆ వ్యర్థాల బరువును లెక్కగట్టి వాటికి సమానమైన నిత్యావసరాలు ఉచితంగా అందిస్తారు. చెత్త, వ్యర్థాల రకాన్ని అనుసరించి కిలోకి రూ. 16 నుంచి రూ. 20 వరకు లెక్కించనున్నారు. ఎన్ని కిలోలు బరువు తూగితే.. ఆలెక్కన లెక్కగట్టి అందుకు సమానంగా నిత్యావసర వస్తువులు అందిస్తారు. గాజు సీసాలు, ప్లాస్టిక్ సీసాలు, పాత పేపర్లు, ప్యాకెట్లు, కవర్లు, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు వంటి వాటిని స్వచ్ఛరథం సిబ్బందికి అందించి.. నిత్యావసరాలు తీసుకోవచ్చు.

## రూ.38.27 లక్షల మిగులు బడ్జెట్‌కు ఆమోదం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి పురపాలక సంఘం నకు రానున్న ఆర్థిక సంవత్సరం 2026-27 నకు సంబంధించిన బడ్జెట్ అంచనాలను మున్సిపల్ చైర్ పర్సన్ జి.రాజ్యలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నందు ఆమోదించడమైనది. బడ్జెట్ నందు వివిధ పద్దుల క్రింద వచ్చు ఆదాయ వ్యయములను అంచనా వేసి, అంచనాల ఆదాయమును ప్రణాళిక బద్ధంగా రాబట్టట కొరకు మరియు వ్యయమును సమతుల్యముగా ఖర్చు చేయుటకు తయారు చేసిన బడ్జెట్ నందు రెవిన్యూ ఆదాయం రూ.6,29,18,000 మూలధనా ఆదాయం రూ 13,20,00,000/- వెరసి మొత్తం ఆదాయం రూ.19,49,18,000, రెవెన్యూ వ్యయము రూ.5,90,91,000/- మరియు మూలధన వ్యయం రూ 13,55,00,000 వెరసి మొత్తం వ్యయము రూ 19,45,91,000/- గా ఉండగా ఆదాయం మిగులు బడ్జెట్ రూ 38,27,000 లతో కౌన్సిల్ బడ్జెట్ కు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు, కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, మేనేజర్ బి సురేష్, అకౌంట్స్ విభాగం, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం



సిఎస్‌పురం,మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి సహాయనిధి నిధులు పేదప్రజలకు వరంలాంటిదని మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, ప్రభుత్వ కనీస వేతనాల సలహామండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, పలువురు నాయకులు అన్నారు. శుక్రవారం మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన భాదితునికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కును పంచాయతీ టిడిపి అధ్య క్షుడు అమడసాని బాలకేశవరెడ్డి అధ్వర్యంలో లబ్ధిదారునికి అందజేశారు. ఈకార్యక్రమంలో బొబ్బూరి రమేష్, డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, బత్తుల రమణయ్య (సర్పంచ్), ఏ.రామకృష్ణంరాజు, అమడసాని బాలకేశవరెడ్డి, కుక్కా తిరపతయ్య, జి.వి.రామరాజు, కె.మహబూబ్ బాషా, యం.వెంకటరాజు, పి.గురుకృష్ణ, బాలకాశయ్య, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ విక్రయదారులకు జరిమానా



ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ప్లాస్టిక్‌ను విక్రయిస్తున్న పలువురు వ్యాపారులకు నగరపాలక సంస్థ అధికారులు శుక్రవారం జరిమానాలు విధించారు. కార్పొరేషన్ పారిశుధ్య విభాగం అధికారులు శుక్రవారం ఉదయం కొత్త కూరగాయల మార్కెట్‌లోని పలు షాపులలో తనిఖీలు నిర్వహించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై వ్యాపారులకు అవగాహన కల్పించారు. నిబంధనలకు విరుద్ధంగా మార్కెట్‌లో ఉన్న ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న వారికి జరిమానాలు విధించారు. సుమారు రూ.30వేలు జరిమానాలు విధించినట్లు కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ ఎం వైష్ణవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి శానిటరి సూపర్ వైజర్ షేక్ బాజీ, సచివాలయ వార్డు ఎన్విరానిమెంట్ సెక్రటరీలు పాల్గొన్నారు.



## డిజిటల్ విధానంలో జనాభా లెక్కల సేకరణ

- సమగ్రంగా 2027 జనాభా లెక్కల సేకరణ దిశగా చర్యలు చేపట్టాలి
- అధికారులకు శిక్షణలో సెన్సస్ విభాగ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సమగ్రంగా 2027 జనాభా లెక్కల సేకరణ దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు సెన్సస్ విభాగ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. ఈ ప్రక్రియలో భాగస్వాములు అయ్యే జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులకు శుక్రవారం ప్రకాశం భవనంలో ప్రారంభమైన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మూడు రోజులపాటు ఈ శిక్షణ కార్యక్రమాలు ఉంటాయి. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈసారి జనాభా లెక్కల సేకరణ డిజిటల్ విధానంలో చేపట్టబోతున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ప్రతి మండలాన్ని రెవెన్యూ గ్రామాలుగా, ప్రతి గ్రామాన్ని బ్లాకులుగా విభజించి వివరాలు సేకరిస్తామని తెలిపారు. మొదటి విడతలో ఇళ్ల గణన, రెండవ విడతలో జనాభా గణన ఉంటుందన్నారు. రెండవ విడతలోనే కుల గణన కూడా చేస్తామన్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది మే నెలలో ఇళ్ల గణన ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ శ్రీ.బి.చిన ఓబులేసు, జడ్పీ సీఈవో చిరంజీవి, ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, డీఈవో రేణుక, మాస్టర్ ట్రైనర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహశీల్దార్లు, అసిస్టెంట్ స్టాటస్టికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



# రైజ్‌లో ఫ్యూజన్ ఫెస్ట్ క్రీడా సంబరాలు

## రెండో రోజు ఉత్సాహంగా సాగిన క్రీడలు





ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగర పరిధిలోని వల్లూరు సమీపంలో ఉన్న రైజ్ కృష్ణ సాయి ప్రకాశం గ్రూప్ విద్యా సంస్థలలో రైజ్ ఫెస్ట్ రెండవ రోజున క్రీడా కార్యక్రమాలు అత్యంత ఉత్సహంగా ప్రారంభించినట్లు సెక్రటరీ అండ్ కర్రెస్పాండెంట్ శిద్దా హనుమంతరావు తెలియజేశారు. ఫెస్ట్ రెండవరోజున క్రీడా పోటీలను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమములో కళాశాల ఛైర్మెన్ శిద్దా వెంకటేశ్వరరావు, శిద్దా సూర్య కుమారి, కళాశాల గౌరవ ఛైర్మెన్ ఇస్కాల రంగమన్నారు, కళాశాల ట్రజరర్ శిద్దా భరత్, రాగా చీఫ్ అడ్వైజర్ శిద్దా ప్రవల్లిక, డైరెక్టర్ డాక్టర్ భాస్కరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం అధ్యాపకులు ఫిజికల్ డైరెక్టర్‌లు పాల్గొన్నారు. ఈ పోటీల్లో రాష్ట్ర నలుమూలల నుంచి 70కి పైగా టీమ్స్ పాల్గొన్నాయి. కబడ్డీ మెన్ విభాగానికి 27, కబడ్డీ ఉమెన్ విభాగానికి 11, వాలీబాల్ మెన్ విభాగానికి 11, బాస్కెట్ బాల్ మెన్ విభాగానికి 13, ఖో-ఖో ఉమెన్ విభాగానికి 07 టీంలు పాల్గొన్నాయి అని కళాశాల రాగ చీఫ్ అడ్వైజర్ శిద్దా ప్రవల్లిక తెలియజేశారు. పోటీలు అన్నీ నాక్ అవుట్ పద్దతి ద్వారా నిర్వహించి, ఫైనల్ రౌండ్‌కి వచ్చిన టీంలు అన్నింటికీ రేపు ఫైనల్ పోటీలు నిర్వహించి, అనంతరం విజేతలకు బహుమతి ప్రదానం జరుగుతుందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ భాస్కరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాలేజీ ట్రెజరర్ శిద్దా భారత్ విద్యార్థులు కేవలం చదువు మాత్రమే కాకుండా ఈ లాంటి క్రీడా పోటీల్లో పాల్గొన్నందున ఎంతో మానసిక ఉల్లాసాన్ని పొందు తారని, ఈ పోటీలలో గెలుపు ఓటమిలను క్రీడాస్ఫూర్తి తో తీసుకోవాలని ప్రతిఒక్కరు విజయం వైపు అడుగులు వేయాలని ఈ సందర్భముగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రారంభ సందర్భముగా క్రీడాకారులను ఉత్సహపరిచేందుకు కళాశాల మేనేజ్‌మెంట్, అధ్యాపకులు కబడ్డీ ఆడిన తీరు అందరిని ఆకట్టుకుంది.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# చాపలమడుగు పంచాయితీ సెక్రటరీ సస్పెండ్

**పంచాయతీ నిధుల దుర్వినియోగ ఆరోపణలపై కలెక్టర్ సస్పెన్షన్ ఉత్తర్వులు**

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్న అధికారులపై అవినీతి ఆరోపణలు తీవ్ర స్థాయికి చేరాయి. చాపలమడుగు గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి (పీడీవో) వి.శ్రీనివాసరావును పంచాయతీ నిధుల దుర్వినియోగం ఆరోపణలపై జిల్లా కలెక్టర్ పి.రాజా బాబు సస్పెండ్ చేశారు.ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి, డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి పంపిన వివరణాత్మక నివేదికలను జిల్లా కలెక్టర్ పరిశీలించి గ్రామ పంచాయతీకి ప్రభుత్వం కేటాయించిన 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి రూ. 12,75,012 వరకు దుర్వినియోగం చేసినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నట్లు పేర్కొన్నారు.ఈ నిధులు గ్రామ పంచాయతీల అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించబడినవి.జరిగిన పరిస్థితులను పరిశీలించిన కలెక్టర్ పీడీవో శ్రీనివాసరావును తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేసి, కఠిన చర్యలకు మార్గం సుగమం చేశారు.సస్పెన్షన్ కాలంలో ప్రభుత్వ నిబంధనల మేరకు పీడీవో శ్రీనివాసరావు జిల్లాకలెక్టర్ అనుమతి లేకుండా మండలాన్ని విడిచి పెట్టకూడదని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. అలాగే, ఆయనకు ప్రభుత్వం జీతం అందుబాటులో ఉంటుందని, కానీ ఇతర అనుమతులు ఆగిపోతాయని పేర్కొన్నారు. ఈ చర్య గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ నిధుల రక్షణకు హెచ్చరికగా మారనుంది.కలెక్టర్ ఆదేశాలను వెంటనే అమలు చేసి, తదుపరి చర్యలు, విచారణ నివేదికలు సమర్పించాలని పుల్లలచెరువు మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఆదేశించారు.

# క్విస్ ఇంజనీరింగ్ కళాశాలకు ప్రైడ్ ఆఫ్ నేషన్ అవార్డు

**ఉత్తమ విద్యను అందిస్తున్న కాలేజిగా గుర్తింపు**

**ఒరిస్సా గవర్నర్ చేతుల మీదుగా అవార్డు ప్రదానం**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు నగర పరిధిలోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలకు ప్రైడ్ ఆఫ్ నేషన్ అవార్డు దక్కింది. ఆసియా టుడే మీడియా వారు ఏటా విద్య, వైద్య, ఫార్మా, వ్యాపార, పర్యావరణ రంగాల్లో విశేష సేవలు అందించే వారిని గుర్తించి ఈ అవార్డు ప్రదానం చేస్తారు. ఏపీలో సాంకేతిక విద్యారంగంలో ఉత్తమ సేవలు, ఇంజనీరింగ్ విద్యలో సరికొత్త విధానంలో విద్యాబోధన, రిసెర్చ్ ని ప్రోత్సహిస్తూ సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు, ఉత్తమ ప్లేస్‌మెంట్స్, వివిధ టెక్నాలజీలపై విద్యార్థులకు ప్రత్యేక విద్యాబోధన తదితర అంశాల్లో సేవలు అందిస్తున్నందుకు గాను క్విస్ కళాశాలను ప్రైడ్ ఆఫ్ నేషన్ అవార్డుకు ఎంపిక చేశారు. విశాఖలో గురువారం నిర్వహించిన ఈ అవార్డు ప్రదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు, కేంద్రమంత్రి ఎస్పీ సింగ్ భాగల్, రాజ్యసభ సభ్యులు గొల్లపూడి బాబురావు ఈ అవార్డును అందజేశారు. కళాశాల తరపున కార్యక్రమానికి హాజరైన ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ డీన్ జగదీశ్ అవార్డును అందుకున్నారు. విద్యార్థులకు విలువతో కూడిన, ఉత్తమమైన, లేటెస్ట్ టెక్నాలజీని అందిపుచ్చుకునేలా తమ కళాశాలలో విద్యాబోధన ఉంటుందని విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి గాయత్రి దేవి అన్నారు. ఈ అవార్డు రావడం చాలా ఆనందంగా ఉందని, ఈ అవార్డు తమ బాధ్యతను మరింత పెంచిందని ఈ సందర్భంగా తెలియజేశారు. కళాశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# కేంద్ర పథకాలు గ్రామస్థాయిలోకి తీసుకెళ్లాలి

**బిజెపి రీజనల్ జోనల్ వక్తల శిక్షణా కార్యశాల ముగింపులో నేతలు పిలుపు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర స్థాయి శిక్షణ మహాభియాన్‌లో భాగంగా ఒంగోలులోని పద్మావతి ఫంక్షన్ హాల్‌లో ప్రకాశం, నెల్లూరు, బాపట్ల జిల్లాల రీజనల్ జోనల్ వక్తల శిక్షణా కార్యశాల ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా రాష్ట్ర పార్టీ నేతలు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి పాల్గొని కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల వద్దకు ఎలా తీసుకువెళ్ళాలి, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంపై దిశానిర్దేశం చేశారు. వర్గ ప్రముఖ్ సురేంద్ర రెడ్డి కార్యశాల ప్రాముఖ్యతను వివరిస్తూ, పోలింగ్ బూత్ నిర్వహణ వక్తల పాత్రపై ప్రసంగించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు పార్టీ సిద్ధాంతాలు, పార్టీ ఆవిర్భావం, చరిత్ర గురించి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సెల్స్ కో-కన్వీనర్ కళ్యాణ్ చక్రవర్తి, రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ రామచంద్రారెడ్డి, ప్రకాశం జిల్లా అధ్యక్షులు సేగ్గం శ్రీనివాసరావు, బాపట్ల జిల్లా అధ్యక్షులు బంగారు బాబు, నెల్లూరు జిల్లా అధ్యక్షులు వంశీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు అశోక్ రెడ్డి, అమర్ సింహం, జిల్లా కన్వీనర్ జె.వి. నారాయణ, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ధను శ్రీనివాసరావు, జిల్లా కో-కన్వీనర్లు లచ్చంశెట్టి టేగ్ర, కొండిశెట్టి రమణయ్య, శాసనాల సరోజిని తదితరులు పాల్గొన్నారు. ఈ శిక్షణా కార్యశాల ద్వారా రాబోయే రోజుల్లో ప్రతి బూత్ స్థాయిలో పార్టీ సిద్ధాంతాలను, మోదీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు.

# ఎస్సీ వర్గీకరణ చేసి ఉద్యోగాలు మరిచారు: నీలం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : యస్‌సి వర్గీకరణ చేసి సామాజిక న్యాయం అంటున్న ముఖ్యమంత్రి ఐదేళ్లు అయినా యస్‌సియస్‌టి బ్యాక్ పోస్టుల నోటిఫికేషన్ కూడా ఇవ్వకపోవటం కూటమి ప్రభుత్వ మనువాదాన్నికి నిదర్శనం అని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేంద్ర రావు ధ్వజ మెత్తారు. శుక్రవారం సమితి కార్యాలయంలో జరిగిన సమావేశంలో నీలం నాగేంద్ర రావు మాట్లాడుతూ ప్రతి ఏటా నిరుద్యోగుల కొరకు జాబ్ క్యాలండర్ ప్రకటిస్తున్న కూటమి ప్రభుత్వం యస్‌సియస్‌టి బ్యాక్ లాగ్ పోస్టుల నోటిఫికేషన్ మాత్రం మర్చిపోయిందన్నారు. గతంలో జిల్లా స్థాయిలో కలెక్టరేట్ ద్వారా బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేసేవారన్నారు. తరువాత సోషల్ వెల్ఫేయిర్ డిపార్ట్మెంట్ ద్వారా జిల్లాలోని అన్ని శాఖల నుండి ఉద్యోగుల ఖాళీల వివరాలు తెపించుకొని బ్యాక్ లాగ్ పోస్టుల నోటిఫికేషన్ ఇచ్చేవార న్నారు. అదేవిధంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కూడా యస్‌సియస్‌టి బ్యాక్ లాగ్ పోస్టుల నోటిఫికేషన్ ఇచ్చేవారన్నారు. యస్‌సియస్‌టి బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ విధానంపై యస్‌సియస్‌టి శాసనసభ కమిటీలు జిల్లాలు వారీగా పర్యటించి జిల్లా అధికారుల ద్వారా రికార్డులు పరిశీలించేవారన్నారు. పెరిగిన జనాభా అనుగుణంగా రీసర్వేషన్ శాతాన్ని పెంచి బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం ముఖ్యమంత్రి చంద్రబాబుని డిమాండ్ చేశారు.

# విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలి

కనిగిరి, మేజర్‌న్యూస్:మున్సిపాలిటీ పరిధిలోని మాచవరం పాఠశాలను కడప రామకృష్ణ మఠం సెక్రటరీ స్వామి అనుపమానంద జి మహారాజ్ సందర్శించారు. వివేకానందుడి జీవిత చరిత్రను, సూక్తులను విద్యార్థులకు వివరించారు. నిజాయితీ, బాధ్యతగా మెలగాలన్నారు. అనంతరం విద్యార్థులకు వివేకానందుడి పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంధాని బాషా, ఉపాధ్యాయులు భాస్కర్, రుషేంద్ర, బి.శ్రీనివాసరెడ్డి, సిద్దారెడ్డి, రామకృష్ణ, వయోలా, కృష్ణవేణి, విజయలక్ష్మి, రమారామకృష్ణ సంఘం సభ్యులు పాల్గొన్నారు .





# ఎస్సీ ఎస్టీలకు మీటర్ ఉంటేనే సోలార్

**మొండి బకాయిలపై దృష్టి సారించాలి**

**ఈ ఈ శ్రీనివాసులు**

ముండ్లమూరు మేజర్ న్యూస్ ఎస్సీ ఎస్టీలకు మేటర్ ఉంటేనే సూర్య ఘర్ సోలార్ బిగిస్తామని 50 రూపాయలకే ఎస్సీ, ఎస్టీలకు మీటర్ ఏర్పాటు చేయనున్నట్లు దర్శి విద్యుత్ శాఖ ఈ ఈ పాలగిరి శ్రీనివాసులు తెలిపారు. మండలమురు సబ్ స్టేషన్ నందు అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఈ శ్రీనివాసులు మాట్లాడుతూ మీటర్లేని ఎస్సీ ఎస్టీలు సచివాలయం కెళ్ళి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వినియోగదారులకు అంతరాయం లేని విద్యుత్తును అందించాలని ఆయన కోరారు. సిబ్బంది వినియోగదారులకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని కోరారు మండలంలోని గ్రామాల్లో పేరుకుపోయిన మొండి బకాయిలపై దృష్టి సారించాలని ఈ ఈ శ్రీనివాసులు కోరారు ఈ కార్యక్రమంలో ఏఈ అంకబాబు లైనింగ్ ఇన్స్పెక్టర్ సాంబయ్య సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కందులు కొనుగోలు



ముండ్లమూరు మేజర్‌న్యూస్: రైతుల తమ పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వ మార్కుపేడ్ ద్వారా కందులు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిందని సొసైటీ అధ్యక్షులు పందుగుల శ్రీనివాసరెడ్డి తెలిపారు. మండలంలోని పసుపు గళ్ళు లో కందులు కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ అధ్యక్షులు పందుగుల శ్రీనివాసరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులు దళారుల బారిన పడకుండా తాము పండించిన కందులను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలని ఆయన సూచించారు ప్రభుత్వ మద్దతు ధర 8 వేల రూపాయలు ప్రకటించిందని ఆయన తెలిపారు. కందులు కొనుగోలు కేంద్రాల్లో కందులు విక్రయించే రైతులు ఈ క్రాప్ తప్పనిసరిగా నమోదు చేసి ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇందూరి పిచ్చిరెడ్డి మాజీ జెడ్పిటిసి పౌలు టిడిపి నాయకులు పందుగుల శ్రీనివాసరెడ్డి సొసైటీ డైరెక్టర్లు ఏరాశి వెంకటేశ్వర్ రెడ్డి నాగినేని నాగేశ్వరరావు చింతల శ్యాం ప్రసాద్ రెడ్డి వివి సుభాషిని టి అంబేద్కర్ రైతులు పాల్గొన్నారు.

# బాలినేనినీ కలిసిన జనసైనికులు

బల్లికురవ మేజర్‌న్యూస్:మండలంలోని కొనిదెన,గంగపాలెం గ్రామానికి చెందిన జనసైనికులు శుక్రవారం రాష్ట్ర మాజీ మంత్రి,జనసేన రాష్ట్ర నాయకులు బాలినేని శ్రీనివాస్‌రెడ్డిని కలిశారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరుగుతున్న జనసేన సభ్యత్వ నమోదు గురించి కార్యకర్తలను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రతి గ్రామంలోనూ జనసైనికులు క్రియాశీలకంగా వ్యవహరించే విధంగా సభ్యత్వ నమోదు ప్రక్రియ కొనసాగాలని ఆయన కార్యకర్తలకు సూచించారు.స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా,కూటమి అభ్యర్థులే విజయం సాధించే విధంగా,గ్రామాలలో జనసైనికులు తమ వంతు పాత్ర పోషించాలన్నారు.



# ముమ్మరంగా శనగ నూర్పిళ్లు

కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండల వ్యాప్తంగా ముమ్మరంగా రైతులు శనగ పంట నూర్పిళ్లు,కోతలు పనులలో నిమగ్నమయ్యారు. ఈ సంవత్సరం మండల వ్యాప్తంగా 4405.10 హెక్టార్లలో శనగ పంటను సాగు చేశారు. తుఫాన్, అకాల వర్షాలు, పంట సాగు ఆలస్యం అవ్వడంతో ఆశించిన స్థాయిలో దిగుబడులు రాలేదని రైతులు అంటున్నారు. ఎకరానికి సుమారుగా 7 నుండి 8 క్వింటాలు అవుతున్నాయని తెలిపారు.మిషన్ కోతకు ఎకరానికి రూ 2200 మిషన్ యాజమాన్యులు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఒక బస్తా ఎత్తి టాక్టర్ కు లోడ్ చేసినందుకు 25 రూపాయలు అదనంగా ఖర్చవుతుందని అంటున్నారు. అయితే ప్రభుత్వం శనగ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం క్వింటాకు రూ 5,875 మద్దతు ధర ప్రకటించడంతో శనగలను అమ్ముకోవడానికి రైతులు ఆసక్తి చూపుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతు సేవా కేంద్రాలు వద్ద శనగ పంట పండించిన రైతుల వివరాలను సీఎం యాప్ నందు నమోదు చేస్తున్నారు. ప్రభుత్వం శనగ పంటకు కనీస మద్దతు ధర ప్రకటించడం వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని రైతులు తెలిపారు.





## గృహప్రవేశ వేడుకల్లో ప్రముఖులు

సిఎస్ పురం,మేజర్ న్యూస్,,మండలంలోని చెన్నపునాయునిపల్లె గ్రామానికి చెందిన బసివి చంద్రశేఖర్ హైదరాబాద్ మాదాపూర్ అయ్యప్పసొసైటీ నందు గురువారం జరిగిన నూతన వసతి గృహప్రవేశ వేడుకల్లో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి,మండల వైసిపి అధ్యక్షుడు పాలగుళ్ళ మల్లికార్జునరెడ్డి పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన హోమపూజలు,వ్రతపూజల్లో పాల్గొన్న నాయకులు బసివి చంద్రశేఖర్ కు నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో పాలగుళ్ళ మల్లికార్జునరెడ్డి,దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి,సర్పం చులు రాధాకృష్ణారెడ్డి,ప్రవీణ్ కుమార్ లు,నాయకులు రంగారెడ్డి,బిటిరెడ్డి,సంగిశెట్టి వాసు,శశి, బి.వి.రెడ్డి,బసివి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## రేపల్లె ఆర్డీవోగా అదనపు బాధ్యతలు స్వీకరించిన గ్లోరియా





రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె ఆర్డీవోగా బాప ట్ల రెవెన్యూ డివిజనల్ అధికారిగా పనిచేస్తున్న గ్లోరియా శుక్రవారం స్థానిక రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో అదనపు బాధ్యతలు స్వీకరిం చారు. 2018 గ్రూప్-1 మెయిన్స్ ఫలితాల అం శంపై ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టులో కొనసాగుతున్న విచారణ నేపథ్యంలో ఈ బదిలీలు జరిగాయి. ఏపిపిఎస్సీ గ్రూప్ -1 ద్వారా నియమించబడిన ఆర్డివోలు, డిప్యూటి కలెక్టర్లు, ఎంపిడివోలుగా నియమించబడిన వారిని కూడా బదిలీ చేశారు. ఈ మేరకు రేపల్లె ఆర్డీవో ఎన్. రామలక్ష్మిని బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో రేపల్లె ఇన్చార్జి ఆర్డీవోగా బాపట్ల ఆర్డీవో పి.గ్లోరియాను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో బాపట్ల ఆర్డీవో పి.గ్లోరియా రేపల్లె ఆర్డిఓగా అదనపు బాధ్యతలను స్వీకరించారు.



## నాటికల పోటీలలో విద్యార్థుల ప్రతిభ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: జిల్లా స్థాయి తెలుగు, హిందీ,ఇంగ్లీషు నాటికల పోటీలలో ఎంపీపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రథమ,ద్వితీయ స్థానాలలో ప్రతిభకనబరచడం హర్షణీయమని జడ్పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పిట్టు విజయభాస్కరరెడ్డి అన్నారు. కర్లపాలెం ఎంవిరాజుపాలెం మోడల్ స్కూల్ విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ ఎం డి.సౌజన్య మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు సంధ్యా శివముఖి,షేక్ ఆఫీఫా,నాగ రుష్యంత్ రెడ్డి,శిరీదుర్గా,రేవతి ,అక్షర్ లు హిందీ ,తెలుగు నాటికలలో ప్రథమ స్థానం,ఇంగ్లీషు లో ద్వితీయ స్థానం సాదించారన్నారు.విద్యార్థులకు మెమోంటో ,బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయులుఎం. ఇందుమతి, జి.పద్మలలిత, పి.ఉషాకిరణ్, కె.సునీత ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## సమాజ భవిష్యత్తుకు బాలికల విద్య పునాది



అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: బాలికల విద్య సమాజ భవిష్యత్తుకు పునాది వేస్తుందని మోపర్రు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి అన్నారు.శుక్రవారం తురుమెళ్ళ 1వ అంగన్వాడి కేంద్రంలో బాల్య వివాహాలపై సూపర్వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు తల్లులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సమావేశంలో విజయలక్ష్మి మాట్లాడుతూ బాల్య వివాహ యుక్త భారత్ కార్యక్రమం పై వంద రోజుల పాటు ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో బాల్య వివాహాల నిర్మూలన అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు.చట్టప్రకారం బాలికల వయస్సు18 బాలుర వయసు 21 సంవత్సరాలు నిండే వరకు వివాహాలు జరపరాధన్నారు. చిన్న వయసు లోనే వివాహాలు జరిపితే బాలికలతో మానసిక ఎదుగుదల లోపించి అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. బాల్య వివాహాలు లేని సమాజం పురోగతి సాధిస్తుందన్నారు.బాల్య వివాహాలు చేయటం చట్టరీత్యా నేరమన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు.

## కొనికిలో నేత్రదానం



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు మండలం కొణికి గ్రామంలో నేత్రదానం జరిగింది. గ్రామానికి చెందిన గుత్తికొండ వెంకాయమ్మ (90) మృతి చెందగా కుటుంబ సభ్యులు నేత్రదానం చేసేందుకు ముందుకువచ్చారు. ఇంకొల్లు రోటరీ అవయవదాన కమిటికి సమాచారం అందించారు. గుంటూరు శంకర కంటి వైద్యశాల వైద్యులు కొణికి వచ్చి వెంకాయమ్మ కార్నియాలను సేకరించారు. నేత్రదానం చేసినందుకు కుటుంబ సభ్యులు గుత్తికొండ సుబ్బారావు, గుత్తికొండ ప్రసాదు, గుత్తికొండ శ్రీను, గుత్తికొండ రవి, సుశీలమ్మ భారతమ్మ పద్మ, అరుణ లకు రోటరీ అవయవ దాన కమిటీ సభ్యులు సోమేపల్లి రామ్మోహన్ రావు, జెట్టి వెంకటేశ్వర్లు, క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ట్రెజరర్ బి. కోటేశ్వరావు, అలవల రాఘవరెడ్డి, గోరంట్ల నాగేశ్వరావు కృతజ్ఞతలు తెలిపారు.

## పింఛన్ల పంపిణీలో నేతలందరూ హాజరు కావాలి



పామూరు, మేజర్‌న్యూస్ : నేడు పంపిణీ చేస్తున్న ముందస్తు ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీలో నేతలందరూ హాజరు కావాలని టిడిపి మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు, టిడిపి పట్టణ అధ్యక్షులు సయ్యద్ అమీర్ బాబు తెలిపారు. కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాల మేరకు నేడు ఉదయం 7.00 గంటలకు ముందస్తు యన్.టి.ఆర్ భరోసా పింఛన్ల నగదు పంపిణీ కార్యక్రమం నిర్వహిం చనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి పార్టీ నాయకులు సమిష్టిగా పాల్గొని పెన్షన్ లబ్ధిదారులకు నగదు అందజేయ నున్నారు. క్లస్టర్ ఇంఛార్జిస్, యూనిట్ ఇంఛార్జిస్, బూత్ కమిటీ ఇంఛార్జిస్, కె.యస్.యస్. మెంబర్స్, తెలుగు మహిళ నాయకులు, తెలుగుదేశం పార్టీ అనుబంధ విభా గం నాయకులు తప్పనిసరిగా హాజరై కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని కోరారు.ప్రతి ఒక్కరు అధికారులతో సమన్వ యం చేసుకుని వృద్ధులు, వికలాంగులు, విధవు లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పింఛన్లు అందేలా చూడాలని సూచించారు. పార్టీ శ్రేణులు సమగ్రంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## తిరుపతిరావు మృతదేహానికి నివాళులర్పించిన నాయకులు



మార్టూరు,మేజర్ న్యూస్: నాలుగు రోజుల నుంచి గుండెపోటుతో బాధపడుతూ గురువారం ఉదయం తిరుపతిరావు మృతి చెందిన విషయం తెలుసుకొని శుక్రవారం ఉదయం తిరుపతిరావు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన టిడిపి నాయకులు మార్టూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కామినేని జనార్ధన్, అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి కుటుంబ సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శివ నాగేశ్వర రావు, గొట్టుపాటి వెంకట్రావు, మందపాటి అంజయ్య, లక్ష్మణరావు, మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## దేవస్థానానికి ఇత్తడి కలశాలు బహుకరణ

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలం సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానానికి చిన్న కొత్తపల్లి గ్రామానికి చెందిన మానం ఉమాకాంతం జ్ఞాపకార్థం కుమార్తె కోగంటి బేబీ సావిత్రి కుటుంబ సభ్యులు ఇత్తడి కలశాలను బహుకరించారు. ఆలయంలోనికి 3 ప్రవేశ ద్వారాలపై ఏర్పాటు చేయనున్న 15 ఇత్తడి కలిశాలను రూ.1.30 లక్షలతో తయారు చేయించినట్లు దాత తెలిపారు. వాటికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ప్రవేశ ద్వారాలపై ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ తిమ్మా నాయుడు చైర్మన్ మురళి సుధాకర్ రావు, పాలక మండల సభ్యులతో పాటు దాతలు, చిన్న కొత్తపల్లి గ్రామస్తులు ఉన్నారు.



## విస్తృతంగా జనసేన సభ్యత్వ నమోదు

చీరాల, మేజర్‌న్యూస్ : జనసేన పార్టీ విలువలతో కూడిన రాజకీయాన్ని ప్రజలకు బలంగా తీసుకెళ్లిందని శ్రీశైలం ఆలయ బోర్డు సభ్యులు అలా అనిల్ కుమార్, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్స మట్ల ధర్మరాజు, కూడా చైర్మన్ షేక్ రియాజ్ లు పేర్కొన్నారు. శుక్రవారం పేరాల కన్యకా పరమేశ్వరి ఆలయంలో చీరాల నియోజకవర్గ జనసేన పార్టీ శ్రేణుల ఆధ్వర్యాన ఉద్యమ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా చేరవేయడానికి ప్రతి ఒక్కరు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు. మీ సభ్యత నమోదు కార్యక్రమం భవిష్యత్తులో పార్టీ బలోపే దానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల శ్రీధర్, గూడూరు శివరామకృష్ణ, మార్కండేయులు, పసుపులేటి సాయి, తోటరాజు, అనిల్, హర్ష, రఘురాం, గండి శేషు, కడలి లక్ష్మణ్, కిరణ్ తేజ, కారంపూడి పద్మిని, నాగలక్ష్మి, వీరమ్మ, మావిడాల శ్రీను పాల్గొన్నారు



## సింగరకొండ తిరునాళ్లకు పటిష్ట బందోబస్తు

అద్దంకి, మేజర్‌న్యూస్: నేటి నుంచి మూడు రోజులపాటు జరగనున్న సింగరకొండ 71వ వార్షిక తిరునాళ్లు సందర్భంగా 650 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం జరిగిన సమన్వయ కమిటీ సమావేశానికి వచ్చిన డిఎస్పి ఏర్పాట్లను పరిశీలించారు. వాహన పార్కింగ్ ప్రదేశాలను, ఆర్టీసీ బస్సు రాకపోకల రహదారులు, విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేసే ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి తిరుణాలను విజయవంతం చేయాలని ఆయన అన్నారు. సమావేశంలో ప్రసన్నాంజనేయ స్వామి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాల ఈఓ లు తిమ్మా నాయుడు, శ్రీనివాసరావు చైర్మన్ లు మురళి సుధాకర్, శ్రీనివాసరావు, తోపాటు ఎమ్మార్వో శ్రీ చరణ్, విద్యుత్ ఈ ఈ మస్తాన్ రావు, ఆయా శాఖల అధికారులు ఉన్నారు.

## తిరుపతిరావు కుటుంబానికి ఆర్థిక సాయం



మార్టూరు, మేజర్‌న్యూస్: ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన విలేకరి తిరుపతిరావుకు కుటుంబ సభ్యులకు. మార్టూరు మండల వైయస్సార్సీపి కన్వీనర్ జంపాల వీరయ్య చౌదరి. తిరుపతిరావు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఏవోగా మురళీకృష్ణ బాధ్యతల స్వీకారం

ఒంగోలు టౌన్, మేజర్‌న్యూస్: నెల్లూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో సూపరింటెండెంట్‌గా సమర్థవంతంగా విధులు నిర్వహించిన టి.మురళీకృష్ణ పదోన్నతి పొంది ఒంగోలులోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయానికి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏవో)గా బదిలీ అయ్యారు. ప్రమోషన్‌తో ఒంగోలుకు వచ్చిన ఆయన జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని కలిసి జాయినింగ్ రిపోర్టు సమర్పించి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శాఖాధికారులు, సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. నెల్లూరులో పనిచేసిన అనుభవం ఒంగోలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిపాలనకు మరింత బలాన్నిస్తుందని అధికారులు పేర్కొన్నారు. ప్రజా ఆరోగ్య సేవల మెరుగుదల దిశగా ఆయన కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బాపట్ల జిల్లా అభివృద్ధిపై మంత్రి పార్థసారథి ఫోకస్

**మొదటి పేజీ తరువాయి** చందోలు, నిజాంపట్నం పోర్టుకు సంబంధించిన రోడ్డు డీపీఆర్ దశలో ఉందని అధికారులు వివరించారు. రూ.180కోట్లతో రైల్వే బ్రిడ్జి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా మెడికల్ అండ్ హెల్త్, ఎడ్యుకేషన్ శాఖలకు సంబంధించి జిల్లాలో పురోగతి అంశాలపై మంత్రి చర్చించారు. జిల్లాలో శాంతిభద్రతలపై ఎస్పీని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు పకడ్బందీగా తీసుకోవాలని, నేరస్తులపై నిరంతర పర్యవేక్షణ ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎం.పీ తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, వేగేశన నరేంద్ర వర్మ, నక్కా ఆనంద్ బాబు, ఎం.మాలకొండయ్య, కలెక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మాతృ,శిశు మరణాలను నియంత్రించాలి




ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా వైద్యాధికారి డా. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నగరంలోని జీజీహెచ్ (రిమ్స్)లో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ కమలశ్రీ పర్యవేక్షణలో ప్రమాద సంకేతాలు గల గల గర్భవతులు, మహిళల సంరక్షణలో నర్సులు, సిబ్బంది తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై శిక్షణ ఇచ్చారు. ప్రధానంగా పలు అంశాలు సూచించారు. ప్రధానంగా సంతాన తరగతులు, క్లినికల్ పరీక్షలు, స్క్రీనింగ్‌తో సహా పూర్తి జనన పూర్వ సంరక్షణను అందించాలి. సంక్లిష్ట అవసరాలు ఉన్న మహిళలను గుర్తించడం. ప్రసవ సమయంలో, ప్రసవ ప్రక్రియలో మహిళలను పర్యవేక్షించడం మరియు వారికి మద్దతు ఇవ్వడం, కొత్త మరియు కాబోయే తల్లులకు తమ పిల్లలకు ఎలా ఆహారం పెట్టాలి, సంరక్షణ చేయాలి, స్నానం చేయించాలి అనే విషయాలు తెలిపారు. కొన్నిసార్లు గర్భధారణలు ప్రణాళిక ప్రకారం జరగవు, మీరు ప్రసవం, గర్భస్రావం, గర్భస్రావం, నవజాత శిశు మరణాలు, నవజాత శిశు అసాధారణతలపై మద్దతు సలహాలను అందించాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ కమలశ్రీ, జిల్లా టీటీటీ డాక్టర్ సుజన, డాక్టర్ రవళి, ఎన్‌జీఓ అర్బాన్ అనుదీప్తి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారులు పాల్గొన్నారు.

## బర్లీ రైతులను రూ.275 కోట్లతో ఆదుకున్న కూటమి

**మొదటి పేజీ తరువాయి** తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనలకు అనుగుణంగా వ్యవసాయ శాఖ మాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు బడ్జెట్టు రూపొందించారని పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ.48,341 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది 53752 కోట్లు కేటాయించారని దాదాపు 11.2 శాతం బడ్జెట్ పెంపు జరిగిందన్నారు. ఇది కేవలం అంకెల పెరుగుదల కాదని, రైతాంగంపై ప్రభుత్వానికి ఉన్న నమ్మకం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఉన్న కట్టుబాటు అని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

**బర్లీ పొగాకు కొనుగోలు చరిత్ర**

దేశానికి విదేశీ మారకద్రవ్యం అర్జించి పెట్టే నల్లబర్లీ పొగాకు ధరలు పతనమై, వ్యాపారులు కొనుగోలు చేయక ఆందోళన ఉన్న రైతాంగానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలిచింది. క్వింటాలుకు రూ.20 వేలు ఉన్న ధర రూ.4వేలు 5వేలకు పడిపోవడంతో తీవ్ర సంక్షోభం ఏర్పడిందని ఎమ్మెల్యే ఏలూరి వివరించారు. ప్రభుత్వం రూ.275 కోట్లు కేటాయించి, దాదాపు 20 మిలియన్ కిలోల పొగాకును మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసి 3040 వేల చిన్న, సన్నకారు రైతులను ఆదుకుందని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. "ఇది చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడే నిర్ణయం. ఎన్నో కుటుంబాలు ఆత్మహత్యల దారికి వెళ్ల కుండా అడ్డుకట్ట వేసిన చర్య" అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2.49 లక్షల ఎకరాల్లో సాగవుతున్న ఆయిల్‌పామ్‌ను బాపట్ల, మార్టూరు, అద్దంకి, కొండేపి ప్రాంతాలకు విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. హార్టికల్చర్ శాఖలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, అగ్రికల్చర్ అధికారులతో పోలిస్తే హార్టికల్చర్ అధికారుల నెంబర్ చాలా తక్కువగా ఉందని పేర్కొన్నారు. హార్టికల్చర్ అధికారుల నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే ఏలూరి కోరారు. ప్రభుత్వం రైతాంగాన్ని ఓటు బ్యాంకుగా కాకుండా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా చూస్తోందని అందుకే అంకెలకే పరిమితం కాకుండా ఆ అంకెల వెనుక ఉన్న భావాన్ని అర్థం చేసుకుని పనిచేస్తోందని ఎమ్మెల్యే ఏలూరి స్పష్టం చేశారు.



## బాలల శాసనసభ యాత్రలో 'డిజేఆర్' ట్రస్ట్ విద్యార్థులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: అమరావతి నందు డీజేఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఒంగోలు నియోజకవర్గంలోని స్కాలర్షిప్ ద్వారా చదివిస్తున్న 100 మంది విద్యార్థులను శాసన సభను సందర్శించారు. బాలల శాసనసభ యాత్ర పేరుతో అసెంబ్లీ సమావేశాలు ఎలా నిర్వహిస్తారో.. సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యలు ఎలా చర్చిస్తారో అని విద్యార్థులకు విజ్ఞాన యాత్రలో భాగంగా విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అసెంబ్లీ అవరణలో శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావుకి, ట్రస్ట్ సభ్యులకు విద్యార్థిని, విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, ట్రస్ట్ నిర్వాహకులు దామచర్ల నాగ సత్యలత, దామచర్ల అనిషా లక్ష్మీ, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## వైవీపై బాలినేని ఆరోపణల దుమారం

**మొదటి పేజీ తరువాయి** కాజేసిన వారి పేర్లు బయటపెట్టాలని శ్రీనివాసరెడ్డి కోరారు. తన కొడుకుపై అసత్య ఆరోపణలు చేసి తనను మానసిక క్షోభకు గురి చేస్తున్నారని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. కాగా ఇప్పుడు బాలినేని చేసిన వ్యాఖ్యలపై రాజకీయంగా పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.

**విభేదాల చరిత్ర.. కొత్త మలుపు**

వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో బాలినేని మంత్రిగా పనిచేసినప్పుడు, వైవీ సుబ్బారెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్‌గా వ్యవహరించారు. ఆ సమయంలోనే ఇద్దరి మధ్య అంతర్గత విభేదాలు ఉన్నాయనే ప్రచారం రాజకీయ వర్గాల్లో నడిచింది. ముఖ్యంగా పార్టీ నిర్ణయాలు, స్థానిక రాజకీయ సమీకరణాల విషయంలో బాలినేని పరోక్షంగా అసంతృప్తి వ్యక్తం చేసిన సందర్భాలు ఉన్నాయి. మంత్రి పదవి నుంచి తప్పించబడిన తర్వాత కూడా బాలినేని పలుమార్లు పార్టీ తీరు పై అలకబూనారు. అప్పట్లో ప్రత్యక్షంగా వ్యాఖ్యానించకపోయినా, వైవీ సుబ్బారెడ్డిపైనే అసంతృప్తి ఉందనే అభిప్రాయం బలపడింది.

**ఓటమి తర్వాత మారిన రాజకీయ పంథా**

2024 ఎన్నికల్లో వైసీపీ ఓటమి అనంతరం బాలినేని జనసేనలో చేరారు. ప్రస్తుతం ఆయన జనసేన పార్టీలో కొనసాగుతున్నప్పటికీ, ఎలాంటి కీలక పదవి దక్కలేదు. ఇదే సమయంలో ఆయన మళ్లీ వైవీ సుబ్బారెడ్డిపై విమర్శలు గుప్పించడం ప్రాధాన్యం సంతరించుకుంది. 'తిరుమల లడ్డూలో ఎంత సంపాదించుకున్నారో నాకు తెలియదు కానీ మిగతా విషయాల్లో చాలానే సంపాదించుకున్నారు' అంటూ చేసిన వ్యాఖ్యలు మరింత చర్చకు దారి తీశాయి. అలాగే డ్వాక్రా గ్రూపుల్లో నగదు కాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, పేర్లు బయటపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

**నాపై ఆరోపణలకు విచారణకు సిద్ధం**

కూటమి పార్టీలో ఉన్న తనపై కూడా ఆరోపణలు చేస్తున్నారని బాలినేని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై వచ్చిన ఆరోపణలపై పూర్తిస్థాయి విచారణ జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కోరినట్లు వెల్లడించారు. తన కొడుకుపై అసత్య ప్రచారం జరుగుతోందని, తనను మానసికంగా వేధిస్తున్నారని అన్నారు. ఒంగోలు నుంచి ఏడు సార్లు పోటీ చేసి రెండు సార్లు మాత్రమే ఓడిపోయానని గుర్తు చేసిన బాలినేని, ఆ రెండు సందర్భాల్లోనూ కూటమి బలంగా ఉండటమే కారణమని పేర్కొన్నారు.

**రాజకీయ ప్రభావం?**

బాలినేని వ్యాఖ్యలతో వైసీపీ అంతర్గత రాజకీయాలు మళ్లీ చర్చకు వచ్చాయి. గతంలోనే ఉన్న విభేదాలు ఇప్పుడు బహిర్గతమవుతున్నాయా? లేక కూటమి ప్రభుత్వంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకోవడానికే ఈ వ్యూహమా? అన్నది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఒకవైపు కూటమి ప్రభుత్వం, మరోవైపు వైసీపీ ప్రతిపక్ష రాజకీయాల మధ్య ఈ వ్యాఖ్యలు మరింత వేడి పెంచేలా కనిపిస్తున్నాయి. వైవీ సుబ్బారెడ్డి నుంచి ఎలాంటి ప్రతిస్పందన వస్తుందన్నదే ఇప్పుడు అందరి దృష్టి. మొత్తానికి వైసీపీలో మొదలైన విభేదాల కథ, కూటమి రాజకీయాల్లోకి వచ్చి కొత్త అధ్యాయాన్ని తెరపైకి తీసుకొచ్చింది. బాలినేని తాజా వ్యాఖ్యలు జిల్లా రాజకీయాలకు మరిన్ని మలుపులు తిప్పనున్నాయా? అన్నది వేచి చూడాలి.

## అభివృద్ధిలో ఎక్కడా రాజీలేదు

**మొదటి పేజీ తరువాయి** ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జిల్లా పార్టీ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, బి ఎన్ విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరావు, దర్శి, వైపాలెం నియోజకవర్గాల పార్టీ ఇన్‌ఛార్జులు ఎరిక్షన్ బాబు, గొట్టిపాటి లక్ష్మి సమావేశానికి హాజరయ్యారు.

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయాలని, వచ్చే ఎన్నికల్లో జిల్లాలోని అన్ని స్థానాల్లో (100 శాతం స్ట్రైక్ రేట్) కూటమి విజయం సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనులు, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఇతర సాగునీటి ప్రాజెక్టుల పూర్తిపై సమీక్షించారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుతున్న పథకాల అమలుపై ఆరా తీశారు. అసెంబ్లీలో చర్చకు వస్తున్న అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ఒక్కో నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి, స్థానిక నేతల మధ్య సమన్వయంపై ప్రత్యేకంగా చర్చించినట్లు తెలుస్తోంది.

**నియోజకవర్గాల వారీగా ప్రాధాన్యతా సమస్యలు**

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి తక్షణ పరిష్కారం కావాల్సిన మూడు ప్రధాన ప్రజోపయోగ సమస్యలను గుర్తించి వాటిపై ఇదే సమావేశంలో ఆదేశాలు ఇవ్వాలనే దిశగా సీఎం సూచనలు చేశారు. తాగునీరు, రహదారులు, సాగునీరు, వైద్య సేవలు, విద్యాసంస్థల మౌలిక వసతులు వంటి అంశాలపై ఎమ్మెల్యేల నుంచి వివరాలు సేకరించారు. ఈనెల 19న ఇన్‌ఛార్జి మంత్రి ఆనం అధ్యక్షతన జరిగిన ముందస్తు సమావేశంలో ఎమ్మెల్యేలు చర్చించిన అంశాలను కూడా సీఎం దృష్టికి తీసుకువచ్చారు. అభివృద్ధి పనుల్లో ఆలస్యం లేకుండా జిల్లా కలెక్టర్లతో సమన్వయం పెంచాలని సూచించారు.

**'సూపర్ సిక్స్' ప్రజల్లోకి.. క్షేత్రస్థాయిలో బలోపేతం**

సమీక్షలో ముఖ్యంగా 'సూపర్ సిక్స్' పథకాల అమలు, ప్రజల్లో అవగాహనపై సీఎం ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామనే విషయాన్ని ప్రతి ఇంటికీ చేరేలా ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో ఏమి జరిగింది? మన ప్రభుత్వం వచ్చాక ఏమి మారింది?" అన్న విషయాలను గణాంకాలతో ప్రజలకు వివరించాలన్నారు. పేదల చెంతకు వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మమేకం కావాలని సూచించారు.

**కార్యకర్తలే పార్టీ బలం**

పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని, ఎక్కడా ఉపేక్ష ఉండకూడదని సీఎం హెచ్చరించారు. ప్రతి కార్యకర్త అందుబాటులో ఉండేలా, గౌరవంగా వ్యవహరించాలని ఎమ్మెల్యేలకు సూచించారు. కార్యకర్తల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, అందరితో సమన్వయం పాటించాలని ఆదేశించారు. ఎవరు ఓటు వేసినా, వేయకపోయినా ప్రజలందరినీ సమానంగా చూడాలని, ప్రతిపక్ష విమర్శలకు తగిన విధంగా వాస్తవాలతో కౌంటర్ ఇవ్వాలని చెప్పారు. ప్రకాశం, మార్కాపురం జిల్లాల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సీఎం ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమల ప్రోత్సాహం, రహదారి విస్తరణ, విద్యా,వైద్య రంగాల అభివృద్ధిపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు కనిపించేలా ఉండాలని, జిల్లా అధికారులతో సమన్వయం పెంచి వేగంగా పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశం ద్వారా ప్రకాశం జిల్లాపై సీఎం తన ప్రత్యేక దృష్టిని మరోసారి స్పష్టం చేశారు.

# శక్తి యాప్‌ను మహిళలు వినియోగించుకోవాలి




చీరాల, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు, మహిళల భద్రతను ప్రాధాన్యతగా తీసుకుంటూ చీరాల సబ్ డివిజన్ పరిధిలో శక్తి బృందం విస్తృత అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. చీరాల డిఎస్పి మోయిన్ సూచనలతో క్షేత్రస్థాయిలో మహిళలకు రక్షణ కవచంలా నిలుస్తున్న ఈ బృందం, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ చైతన్యపరుస్తోంది. ఇందులో భాగంగా శుక్రవారం శక్తి బృందం కానిస్టేబుల్ సుబ్బారావు, చీరాల పట్టణంలోని ప్రముఖ వస్త్ర దుకాణమైన నందిని సిల్క్స్ ను సందర్శించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై, ప్రస్తుత సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లు, పోలీసు శాఖ కల్పిస్తున్న భద్రతా చర్యల గురించి విపులంగా వివరించారు. ముఖ్యంగా, ఆపదలో ఉన్న మహిళలకు 'శక్తి యాప్' ఏ విధంగా రక్షణగా నిలుస్తుందో ప్రాక్టికల్‌గా వివరించారు. స్మార్ట్‌ఫోన్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఒక చిన్న బటన్ నొక్కడం లేదా ఫోన్‌ను షేక్ చేయడం ద్వారా పోలీసుల సహాయం ఎలా పొందవచ్చో చూపించారు. ఈ యాప్ ద్వారా బాధితురాలి లొకేషన్ తక్షణమే కంట్రోల్ రూమ్‌కు చేరుతుందని, తద్వారా నిమిషాల వ్యవధిలోనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని రక్షణ కల్పిస్తారని భరోసా ఇచ్చారు. ప్రతి మహిళా ఉద్యోగి తన రక్షణ కోసం ఈ యాప్‌ను తప్పనిసరిగా తమ మొబైల్ ఫోన్ లలో ఇన్‌స్టాల్ చేసుకోవాలని సూచించారు. అంతేకాకుండా, మహిళలకు సంబంధించిన చట్టాలు, పని ప్రదేశాల్లో, ప్రయాణించే మార్గాలలో ఎవరైనా వేధింపుల గురిచేస్తే, ఇతర అత్యవసర సమయాల్లో అనుసరించాల్సిన వ్యూహాల పై వారికి అవగాహన కల్పించారు. ఏదైనా వేధింపులు ఎదురైనప్పుడు భయపడి మౌనంగా ఉండకుండా, వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. మహిళల సమాచారం అత్యంత గోప్యంగా ఉంచబడుతుందని, వారు ధైర్యంగా ముందుకు వచ్చి తమ సమస్యలను చెప్పుకోవచ్చునని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నందిని సిల్క్స్ మహిళా సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.



## ఆంగ్లేయులకు సింహస్వప్నం ఆజాద్

బాపట్ల, మేజర్‌న్యూస్: బ్రిటిష్ వారి గుండెల్లో నిద్రించి, వారికి సింహ స్వప్నం గా మారారు చంద్రశేఖర్ ఆజాద్. భారత స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న తొలి సాయిధ పోరాట యోధుడు ఆయన. లాలా లజపతిరాయ్ మృతికి కారణమైన ఆంగ్లేయ అధికారులపై ప్రతీకారం తీర్చుకొని, భారతీయుల సత్తా చాటారు ఆజాద్. ఆయన త్యాగం నిరుపమానమైనది. ఆయన రుణం మనం ఎన్నటికీ తీర్చుకోలేనిది. ఆంగ్లేయుల చేతికి చిక్క కూడదనే ఆలోచనతో, చివరకు బ్రిటిష్ పోలీసులు చుట్టుముట్టగా తనను తాను పిస్తోల్ తో కాల్చుకొని, అమరుడయ్యారు ఆజాద్. చంద్రశేఖర్ ఆజాద్ 95 వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో మండల కార్యాలయం వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు, న్యాయవాది భాస్కర రావు పాల్గొన్నారు.



## ప్రతి విద్యార్థి ఇష్టంతో చదవాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే విజయం సాధించవచ్చు అని మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు సూచించారు శుక్రవారం పట్టణ ఆదర్శ వేదిక ఆధ్వర్యంలో ఆంధ్ర రత్న మున్సిపల్ హైస్కూల్ నందు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు వ్రాయు విద్యార్థులు 35 మందికి అవసరమైన పరీక్షా సామాగ్రిని( ప్యాడ్, స్కేల్, పెన్,పెన్సిల్ ,షార్ప్నర్, ఎరాజర్ మొదలైనవి), దాతల సహాయ సహకారములతో అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తూ ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి విద్య చాలా అవసరం అన్నారు. పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ యడ్లపల్లి కిషోర్ బాబు మాట్లాడుతూ దాతల సహకారంతో మండలంలోని పలు స్కూళ్లలో పదో తరగతి చదువుతున్న వారికి పరీక్ష సామాగ్రిని అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, అధ్యక్షులు బి.వి. మోహన రావు, పట్టణ ఆదర్శ వేదిక సభ్యులు సాయి కృష్ణ మాచార్యులు, కె. వెంకటేశ్వరరావు, కె .నటరాజు, కె.అనంద రావు, సాంబశివ రావు, తదితరులు పాల్గొన్నారు.

## నిరక్షరాస్యతను రూపుమాపుదాం



చిన్నగంజాం,మేజర్ న్యూస్: చిన్నగంజాంమండలంలో నిరక్షరాస్యతను రూపుమాపుదామని అక్షరాంధ్ర డివిజనల్ సూపర్వైజర్ మనోరంజన్ అన్నారు. శుక్రవారం వెలుగు డిఆర్డిఏ ఆధ్వర్యంలో అక్షరాంధ్ర కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. దీనిలో భాగంగా చిన్నగంజాం పంచాయితీ సోపిరాల గ్రామంలోని శ్రీ లక్ష్మీ గ్రామసంఘం పరిధిలో పదిమంది అభ్యాసకులను కలిసి మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీసచదువు వల్ల కేవలం సంతకాలునేర్చుకోవడమే కాకుండా, బ్యాంకు పనుల్లో, బస్సుల్లో, ఊరిపేరు కనుక్కోవడానికి, చిన్నచిన్న లెక్కలు చేయడానికి, ఇతర లావాదేవీల్లో వీరిని ఎవరూ మోసంచేయకుండా ఉండటానికి అక్షరాంధ్ర కార్యక్రమం ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఏపిఎం సుబ్బారావు మాట్లాడుతూ చిన్నగంజాంమండలంలో 3200 మందిని అక్షరాంధ్ర కార్యక్రమం క్రింద నమోదుచేయడం జరిగిందని, వారికి విద్యను బోధించేటందుకు 255 మంది టీచర్స్ ని నియమించి స్వచ్ఛందంగా విద్యను అందిస్తున్నారని ఆయనఅన్నారు. దీనిలో భాగంగా మార్చి4వ తేదీన ప్రీ ఫైనల్ పరీక్షనిర్వహించడం జరుగుతుందని, మార్చి15వ తేదీన ఫైనల్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏపిఓ శ్రీలక్ష్మి, ఉపాధ్యాయురాలు ఝాన్సీ రాణి పాల్గొన్నారు.

## రీచ్ సంస్థకు, ఏల్చూరి పాపారావుకు సంబంధం లేదు: గోన మాధవి



బాపట్ల మేజర్ న్యూస్: నేను గోన ఎబెనేజర్ శ్యాముల్ భార్యను నా భర్త రీచ్ సంస్థను స్థాపించిన వ్యక్తి నేను రీచ్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ భార్యను నాకు ఈ అర్హతలు ఉన్నాయి కానీ నీకు ఎ అర్హత ఉంది అని ఏల్చూరి పాపారావును గోన మాధవి ప్రశ్నించింది. గురువారం పట్టణంలోని అంబేద్కర్ స్టాచ్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కి ఏల్చూరి పాపారావు కి రీచ్ సంస్థకు ఏంటి సంబంధం అని ప్రశ్నించింది. రీచ్ సంస్థ 1982లో స్థాపించబడింది, ఈ సం స్థలో నేను ఎప్పుడూ కూడాను నిన్ను చూడలేదు మా వారు గోన ఎబినేజర్ శామ్యూల్ చనిపోయి నప్పుడు కనపడ్డావు ఈ సంస్థను నేను చూసుకు ంటాను మీరు కార్యక్రమాలన్నీ పూర్తి చేసుకొని ప్రశాంతంగా రండి చెప్పి దొడ్డిదారిన డాక్యుమెం ట్లన్నీ తీసుకుని ఫేక్ రిజిస్ట్రేషన్ చేయించుకు న్నావ్, ఈ సంస్థకు నీకు ఏంటి సంబంధం నీకు ఎవరు రాసిచ్చారు అని నిలదీశారు. వీటన్నిటికీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దళిత నాయకులు బిఎస్పి పార్టీ బాపట్ల అధ్యక్షులు గుదే రాజారావు, జై భీమ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొచ్చెర వినయ్ రాజు, కాగిత కోటేశ్వరరావు, చంద్రశేఖర్, శ్యామ్ పాల్గొన్నారు.

## విజయవాడ మహాధర్నాకు అంగన్వాడీలు సిద్ధం కావాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని కోరుతూ ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) బాపట్ల ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రేఖ ఎలిజిబెత్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలకు ముందు అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కార్మికులు, స్కీం వర్కర్లు వేతనాలు పెంచారని ఆందోళన చేస్తున్నా పట్టించుకోకుండా రాష్ట్రప్రభుత్వం ఎమ్మెల్యేలకు ఎమ్మెల్సీలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల గిఫ్ట్ కూపన్లు ఇవ్వటం ఏంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమానికి ఆర్టిసి ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు తిరుమల రెడ్డి,మున్సిపల్ యూనియన్ బాపట్ల జిల్లా కార్యదర్శి సామ్యూల్ మద్దతుని తెలియజేశారు. అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ బాపట్ల జిల్లా అధ్యక్షులు ఝాన్సీ, బ్యూలా, ప్రమీల బాపట్ల సిఐటియు నాయకులు శరత్ తదితరులు పాల్గొన్నారు.



## వైసిపి ఎంపిపి మాతృ యోగం

వెల్లిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కంకణపాడు పంచాయతీలోని అగ్రహారం కు చెందిన టీడీపీ నాయకులు నాగూర్ యాదవ్ భార్య&మండల వైస్ ఎంపీపీ తల్లి.. గురువారం నాడు సాయంత్రం అనారోగ్యతో మరణించినది ఈ విషయం స్థానిక టీడీపీ నాయకులు ద్వారా తెలియడం తో వారి స్వగ్రామం వెళ్లి ఆమె పార్దివ దేహానికి నివాళులు అర్పించి బాధల్లో ఉన్న నాగూర్ కుటుంబ సభ్యులు ను పరామర్శించిన డీసీఎంస్ చైర్మన్ శ్యామల కాశీరెడ్డి ఈ కార్యక్రమం లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి,ఎంపీపీ రామన మహాలక్ష్మి,మాజీ మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, మాజీ జడ్పీటీసీ రామన తిరుపతి రెడ్డి,ఎంపీటీసీ సభ్యులు చిలకళ వెంకటేశ్వర్లు రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కారేంపూడి వెంకటేశ్వర్లు, కార్యదర్శి బత్తుల తిరుపతి రెడ్డి, నియోజకవర్గ ఐటీడీపి కో ఆర్డినేటర్ నల్లబోతుల నాగరాజు, pacs డైరెక్టర్ బొప్పారాజు లక్ష్మి నారాయణ, స్థానిక టీడీపీ నాయకులు చిలకళ లక్ష్మీరెడ్డి, నాశర్ తదితరులు ఉన్నారు.




## ఆశా వర్కర్ సమస్యలు పరిష్కారం చేయాలి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆశ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ సమావేశం ఎం సరోజ అధ్యక్షతన స్థానిక సిఐటియు కార్యాలయం నందు జరిగింది. సమావేశంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు జి విశ్రాంతమ్మ, ఎం సరోజ మాట్లాడుతూ ఆశ వర్కర్స్ కనీస వేతనాలు చెల్లించాలని, అన్ని రకాల సెలవులు ఇవ్వాలని అర్హత ఉన్న ఆశా వర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని పని భారం తగ్గించాలని అన్నారు. మార్చ్ 5వ తేదీన ఆశా వర్కర్ సమస్యలపై విజయవాడలో జరిగే ధర్నాలో ఆశా వర్కర్స్ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఆశ వర్కర్ గా గత 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న ఆశా వర్కర్లను కార్మికులగా గుర్తించట్లేదని అన్నారు..ఆశా వర్కర్ రిటైర్డ్ అయిన వారికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని. రిటైర్మెంట్ బెనిఫిట్ ఆశా వర్కర్ ఇవ్వాలని రిటైర్డ్ అయిన ఆశకు పెన్షన్ గా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు బి జోష్మి, ఎస్కే మైనాజ్ ,కే రమాదేవి, అంజలి, లక్ష్మీదేవి,చాందిని, ఎస్తేరమ్మ తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు పుట్టగొడుగుల సాగుపై శిక్షణ

బాపట్ల, మేజర్‌న్యూస్: మాంసాహారాన్ని మించిన ప్రోటీన్లు పుట్టగొడుగులలో పుష్కలంగా ఉన్నాయని, మారుతున్న పర్యావరణానికి అనుగుణంగా పుట్టగొడుగులను ఆహారంగా తీసుకోవడం శ్రేయోదాయకమని బాపట్ల వ్యవసాయ కళాశాల మొక్కల తెగుళ్ళ విభాగాధిపతి డా. వి. ప్రసన్నకుమారి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మర్రిపూడి, తోటమాలపల్లి గ్రామంలో పుట్టగొడుగుల పెంపకంపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె పుట్టగొడుగుల ప్రాధాన్యతను, దానిలోని పోషక విలువలను గురించి రైతులకు తెలియజేశారు. పుట్టగొడుగుల పెంపకం పై పూర్తి అవగాహనను కల్పించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. షేక్ అబ్దుల్ సలాం పుట్టగొడుగుల పెంపక విధానాన్ని రైతులకు సమగ్రంగా వివరించారు. వ్యవసాయ కళాశాల నాలుగవ సంవత్సరం ఈ.ఎల్.పి. విద్యార్థులు ఈ పుట్టగొడుగుల పెంపక విధానాన్ని రైతులకు ప్రత్యక్షంగా చూపించారు. యువ రైతులు చురుగ్గా పాల్గొన్న ఈ కార్యక్రమంలో రైతులకు వరిగడ్డి సంచి, విత్తనములు, భావిష్టిన్ బ్యాగు, పుట్టగొడుగులను సాగు చేసే విధానం గురించిన పుస్తకాన్ని అందించారు.

## నేడు 7696 మందికి పింఛన్ల పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలంలోని 20 గ్రామ పంచాయతీ లలో రేపు ఉదయం నుంచి సాయంత్రం లోపు వృద్ధులు, వితంతువులు,దివ్యంగుల అందరికి పెన్షన్లు పంపిణి చేసి నూరు శాతం నమోదు చేయాలని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో పెన్షన్ పంపిణీ చేసే సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రేపు ఉదయం 6.30 నుంచి ఇంటింటికి వెళ్లి వినయ పూర్వకంగా పెన్షన్ అందించాలన్నారు.159 మందితో 7696 మంది పెన్షన్ దారులకు 3,31,35,000 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు.



## పేదలకు చీరెలు పంపిణీ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం ఎంవిరాజుపాలెంలోని 10 మంది నిరుపేద మహిళలకు ఫౌండేషన్ ప్రెసిడెంట్ పఠాన్ అహ్మద్ బాష చీరెలను అందజేశారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందన్నారు. దాతలు,సభ్యుల సహకారంతో క్రమం తప్పకుండా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మీ రిటైర్డ్ షేక్ మస్తాన్ వలి హనరి లెఫ్టినెంట్ ,మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ బాష, షేక్ బహుదూర్ ,షేక్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానంలో దుకాణాలకు వేలం పాటలు

సిఎస్ పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు వివిధ దుకాణాల నిర్వాహణకు సంభందించి మార్చినెల 2వతేది సోమవారం ఉదయం 11గంటలకు దేవస్థానం ఆవరణలో దేవాదాయ అధికారుల పర్యవేక్షణలో టెండర్ కం బహిరంగ వేలంపాటలు నిర్వహించనున్నట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజ నరసింహబాబు తెలిపారు.ఈసందర్భంగా తలనీలాలు పోగుచేసుకునే హక్కు,కొబ్బరికాయలు పూజాద్రవ్యములు పండ్లు పూలు అమ్ముకునే హక్కుకు మాత్రం ఇ ప్రోక్యూర్ మెంట్ కం సీల్డు టెండర్ కం బహిరంగ వేలంపాటలు మిగతావాటికి సీల్డు టెండర్ కం బహిరంగ వేలం పాటలు నిర్వహించనున్నట్లు దుకాణాలకు సంభందించి 01-04-2026 నుండి 31-03-2027 వరకు మాత్రమే నిర్వహించుకునేందుకు వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు వేలంపాటలలో పాల్గొనువారు దేవస్థానం నియమ నిబంధనల మేరకు ధరావత్తు సొమ్మును 02-03-2026 సోమవారం ఉదయం 10గంటలలోపు చెల్లించి వేలంపాటల్లో పాల్గొనగలరని ఈఓ నరసింహబాబు ప్రకటనలో తెలిపారు.



## ఇంజనీరింగ్ కళాశాలలో హైడ్రో ఫోనిక్స్ కిట్లు పంపిణీ

బాపట్ల, మేజర్‌న్యూస్: అసోసియేట్ డీన్ డాక్టర్ డి డి స్మిత్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కే కృపావతి ఆధ్వర్యంలో బాపట్ల, కంకటపాలెం, జమ్ములపాలెం, రేటూరు, చెరుకుపల్లి, నల్లమోతురువారి పాలెం గ్రామాల రైతులకు 30 హైడ్రోపోనిక్స్ యూనిట్లు పంపిణీ శుక్రవారం జరిగింది. ఇందులో భాగంగా రైతులని ఉద్దేశించి మట్టి లేకుండా కేవలం పోషకాలు కలిపిన నీటిని ఉపయోగించి మొక్కలను పెంచే ఆధునిక వ్యవసాయ పద్ధతిని నేలకి బదులుగా మొక్కల వేర్లను అవసరమైన పోషకాలను నేరుగా నీటిని అందిస్తారు. ఇది తక్కువ స్థానంలో, తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి ఇచ్చే ఏడాది పొడవునా సాగు చేయగల పద్ధతిని అసోసియేట్ డీన్ డాక్టర్ డిడి స్మిత్ రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ డాక్టర్ ఱ.ఱ స్మిత్, డాక్టర్ జి రవి బాబు, ADA కె ధనరాజ్ విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్ పి రమేష్ నిర్మల్, డాక్టర్ ం విష్ణువర్ధన్ ,డాక్టర్ ఎన్ అశోక్ కుమార్, డాక్టర్ కే లావణ్య, డాక్టర్ ఎ అశోక్ కుమార్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పాల విక్రయ కేంద్రాలపై ఆహార భద్రతా అధికారి తనిఖీ

బాపట్ల, మేజర్‌న్యూస్: రాజమహేంద్రవరంలో పాల కల్తీ ఘటనా నేపథ్యంలో బాపట్ల జిల్లాలోని పాల విక్రయ కేంద్రాలలో తనిఖీ నిర్వహించడం జరుగుతుందని బాపట్ల జిల్లా ఆహార భద్రతా తనిఖీ అధికారి ప్రణీత్ తెలిపారు. శుక్రవారం బాపట్ల పట్టణంలోని పలు పాల విక్రయ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పాల నమూనాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజమండ్రిలో పాల కల్తీ వల్ల మృతి చెందిన అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించటంతో బాపట్ల జిల్లాలో ఆహార భద్రత తనిఖీ అధికారులు ఆయా పాల అమ్మకపు కేంద్రాల వద్ద ముమ్మరంగా తనిఖీలను విస్తృతంగా చేపట్టటం



జరిగిందన్నారు. ప్రజా ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించిందని, కల్తీ లేని పాలను ప్రజలకు విక్రయించేలా చూడాలని పాల వ్యాపారులతో ఆయన పేర్కొన్నారు. ఆహార భద్రత కమిషనర్ ఆదేశాల మేరకు పాల విక్రయ కేంద్రాలపై తనిఖీలను నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో అన్ని ప్రాంతాల్లో పాలను తనిఖీలు చేసి శాంపిల్స్ పరీక్షా కేంద్రాలకు తరలిస్తామన్నారు. ఎటువంటి కల్తీ ఉన్నట్లు తేలిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ప్రణీత్ హెచ్చరించారు. ప్లాస్టిక్ బాటిల్ లో కానీ, అల్యూమినియం డబ్బాల్లో కానీ పాలను నిల్వ చేయకూడదన్నారు. కేవలం స్టెయిన్లెస్ స్టీల్ పాత్రలోనే పాలను నిల్వ చేయాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ తనిఖీ లలో ఆహార భద్రతా తనిఖీ సిబ్బంది ఆయన వెంట ఉన్నారు.

## మినుము పంటకు క్లీనింగ్ గ్రేడింగ్ ద్వారా అధిక ఆదాయం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని మినుము పైరు కోతకు సిద్ధంగా ఉందని తేమ 15.18 శాతం ఉండేవిధంగా కోతలు కోయ్యాలని మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయరాజు అన్నారు. శుక్రవారం నిజాంపట్నం పంచాయతీ పసుమర్తి వారి పాలెం లో పొలంబడి కార్యక్రమాన్ని ఏవో విజయ రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులతో మినిమం పొలాలని పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ మినపకాయలు లేత గోధుమ రంగు లేదా నల్ల రంగు ఉన్నప్పుడు గింజలు గట్టి పడతాయని అందుచేత ఉదయం సమయంలో పంటలను కోత కోయాలని సూచించారు. కోత అనంతరం అపరాలు 12 శాతం తేమ ఉండే విధంగా నిల్వ చేసుకోవాలన్నారు. అనంతరం అదనపు ధర వచ్చేవరకు స్వయం సంఘాలుగా ఏర్పడి దాల్ మిల్లులు ఏర్పాటు చేసుకుని క్లీనింగ్ గ్రేడింగ్ ద్వారా అధిక ఆదాయం వచ్చే విధంగా రైతులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఉత్పత్తి సంఘాల ద్వారా దళారులు లేకుండా రైతులు తమ పండించిన పంటను నేరుగా అమ్ముకునే విధంగా ప్రభుత్వం ఎసుల బాటు చూపిస్తుందన్నారు. పొలంబడి ద్వారా ఎంపిక చేయబడిన 30 మంది రైతులకు ప్రభుత్వం గుర్తింపు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో వి ఏ ఏ అజయ్ గోపి, రైతులు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డుపై అసత్య ప్రచారం: పాలెపోగు రాంబాబు



యద్దనపూడి, మేజర్‌న్యూస్: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వెంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని ఎటువంటి ఆధారాలు లేకుండా ప్రచారం చేయటం హిందువుల మనోభావాలు దెబ్బతీసే చర్య అని వైసిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ పాలెపోగు రాంబాబు విమర్శించారు. యద్దనపూడి మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వామివారి లడ్డు ప్రసాదంలో ఎటువంటి జంతు కొవ్వు లేదని కొన్ని రకాల రసాయనాలు ఆనవాళ్లు మాత్రమే ఉన్నాయని సిట్టు నివేదిక స్పష్టం చేసిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని హిందువుల నుండి దూరం చేయాలనే ఉద్దేశంతోనే ఈ విధమైన ఆరోపణలు చేశారని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆధారాలు లేకుండా వాఖ్యలు చేసినందుకు హిందువులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో అన్ని మతాలు కలిసికట్టుగా పండుగ జరుపుకుంటు రాష్ట్ర ప్రతిష్టను పెంచుతుంటే, తిరుమల శ్రీవారి లడ్డు ప్రతిష్టను దిగజార్చే విధంగా వ్యవహరించడం రాష్ట్ర పరువు ప్రతిష్టకు మచ్చ తెచ్చిందన్నారు. అమరావతి, చెన్నై, భువనేశ్వర్, హైదరాబాద్, అమెరికా, వంటి ప్రాంతాలలో వెంకటేశ్వర స్వామి దేవాలయాల అభివృద్ధికి కూడా వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కృషి చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రసాద్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాసెట్ రజతోత్సవం గోడపత్రిక ఆవిష్కరణ



వేటపాలెం, మేజర్‌న్యూస్: సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ లో మార్చి 5, 6 తేదీలలో నిర్వహించనున్న రజతోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ సాంకేతిక సదస్సు "సాసెట్ రజతోత్సవం" గోడపత్రికను కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ యస్. లక్ష్మణరావు సంయుక్తంగా ఆవిష్కరి ంచారు.ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు డా. కె. జగదీష్ బాబు మాట్లాడుతూ సదస్సులో వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం రూ.5 లక్షల నగదు బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు కళాశాల జాలతలాన్ని సం దర్శించాలని సూచించారు. సదస్సులో ప్రదర్శన పత్రాలు, ప్రాజెక్టు ప్రదర్శ నలు, సాంకేతిక ప్రశ్నోత్తరాలు, ఆలోచన ప్రతి పాదనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సాంకే తిక సవాల్ పోటీలు, ఛాయాచిత్ర పోటీలు, ఈ- క్రీడలు, కృత్రిమ మేధస్సు కార్యక్రమాలు తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలి పారు. విద్యార్థులు వివిధ ప్రదర్శన స్టాళ్లను ఏర్పాటు చేయనున్నారు.కార్యక్రమంలో డా. సి. సుబ్బారావు, వనమా దొర నాగ సాయినాధ్, ఆర్.వి. రమణమూర్తి, విభాగాధిపతులు పాల్గొన్నారు.



## నేడు కుట్టుమిషన్ సృష్టికర్త ఇలియాస్ హో పుట్టినరోజు వేడుక



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల టైలర్స్ ఆధ్వ ర్యంలో శనివారం కుట్టు మిషన్ సృష్టికర్త ఇలియాస్ హో పుట్టిన రోజు వేడుకను నిర్వహిస్తున్నట్లు మండల టైలర్స్ అధ్యక్షులు మహమ్మద్ ఇస్మాయిల్ శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భట్టిప్రోలు రథం సెంటర్లో సాయి మందిర్ కళా మండపంలో కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు. వేల్పూరి నాగేశ్వరావు,పరిశా నాగేశ్వరావు, నాగిశెట్టి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 1న శ్రీగిరిలో హనుమాన్ చాలీసా పారాయణ

ఒంగోలు కల్చరల్, మేజర్‌న్యూస్:ఒంగోలు కొండమీద శ్రీగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మార్చి 1వ తేదీ ఆదివారం ఉదయం పది గంటలకు శ్రీ గిరి గో క్షేత్రంలో బాల బాలికలతో అఖండ హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమంతో పాటు శ్రీగిరి క్షేత్ర పాలకుడు అభయాంజనేయ స్వామి వారికి విశేష పూజలు జరుగుతాయని శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్యనిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, శ్రీగిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్, ధర్మకర్తల మండలి ప్రతినిధులు వెల్లడించారు. ప్రముఖ ఆధ్యాత్మిక శిక్షణా సంస్థ చిన్మయ మిషన్ స్థాపించి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకుని చిన్మయ అమృతోత్సవం పేరిట మార్చి 1వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు శ్రీగిరి దేవస్థానం గో క్షేత్రంలో జరుగ నున్న అఖండ హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వివరాలకు.పేర్ల నమోదుకు శ్రీ గిరి దేవస్థానం కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

**ప్రతి ఆదివారం శ్రీగిరి బాల విహార్ శిక్షణా తరగతులు;**

చిన్మయ మిషన్ తోడ్పాటుతో ప్రతి ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు శ్రీ గిరి గో క్షేత్రంలో జరిగే శ్రీగిరి బాల విహార్ ఆధ్యాత్మిక ధ్యాన వ్యక్తిత్వ వికాస ఉచిత శిక్షణా తరగతులలో బాల బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు కోరారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

చిన్నగంజాం,మేజర్ న్యూస్:విద్యుత్ లైన్ల మరమ్మత్తుల కారణంగా నేడు ఉదయం9గంటల నుంచి మధ్యాహ్నం రెండుగంటల వరకు పెద్దగంజాం,పల్లెపాలెం,కాటంవారి పాలెం,కోడూరివారిపాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ,ఎల్ బ్రహ్మం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు ఈ అసౌకర్యానికి సహకరించ వలసిందిగా ఆయన కోరారు.